పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 84 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 25-6-2026 పేజీలు 12 వెల 5/-

# తెలంగాణలో సర్ షురూ

## రాష్ట్రంలో నేటి నుంచి ఇంటింటి సర్వేకు వెళ్లనున్న బీఎల్‌వోలు



**హైదరాబాద్/సిటీ, జూన్ 24: మీడియా టుడే**
సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా.. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తెలంగాణలో గురువారం(జూన్ 25) నుంచి ప్రారంభించనుంది. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) గురువారం నుంచి ఇంటింటి సర్వేకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయనున్నారు. ఈసీఐ ఇప్పటికే నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియను చేపట్టేందుకు దాదాపు 90 వేల మంది ప్రత్యక్షంగా పనిచేయనున్నారు. వారిలో ఇంటింటి సర్వే చేపట్టనున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) 35,985 మంది, క్షేత్రస్థాయిలో బీఎల్‌వో సూపర్ వైజర్లు 3,596 మంది కాగా.. రాజకీయ పార్టీల తరఫున ప్రతినిధులుగా ఉండే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) 49,018 మంది. వచ్చే నెల 24వ తేదీ నాటికి ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాల నమోదును పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లి వివరాల నమోదుకు సహాయం చేసి, పూర్తిచేసిన ఫారాలను సేకరిస్తారు.

# ఇరాన్‌కు రండి..

### ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..




**న్యూఢిల్లీ, జూన్ 24 మీడియా టుడే**
ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సింది గా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు. జులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరఫున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

### రాహుల్ ప్రధాని అయితేనే

# ఈసీ కంట్రోల్‌లో ఉంటుంది

**సంగారెడ్డి, జూన్ 24 మీడియా టుడే**



'రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్‌లో ఉంటుంది. అప్పటిదాకా ఈ ఓట్ల పంచాయతీలు ఇలాగే ఉంటాయి.. ఎందుకంటే ప్రధాని మోదీ ఏం చెబితే ఎన్నికల కమిషన్ అదే చేస్తోంది. అందుకే కొన్ని రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు తర్వాత బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయి' అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ జూమ్ మీటింగ్‌లో చేసిన సూచనల మేరకు సంగారెడ్డిలో బుధవారం సాయంత్రం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఏఆర్‌పై కాంగట?స్రకు చెందిన బూత్‌లెవల్ ఏజెంట్లు, పార్టీ ముఖ్యనేతలకు జగ్గారెడ్డి దిశానిర్దేశం చేశారు.

# ఏపీలో స్వర్ణాధ్యాయం!

- సీఎం చంద్రబాబు
- రాయల సీమ గ్రోత్ ఇంజన్ 'జొన్నగిరి'
- రాష్ట్రం అన్నపూర్ణే కాదు, రత్నగర్భ కూడా..
- జొన్నగిరిలో జ్యువెలరీ పార్కు ఏర్పాటు
- దేశానికి సరిపడా బంగారం ఇక్కడి నుంచే..
- చిత్తూరు, అనంతలోనూ త్వరలో గోల్డ్ మైన్స్
- కర్నూలు జిల్లా జొన్నగిరి సభలో చంద్రబాబు
- జియో మైసూర్-జొన్నగిరి ప్రాజెక్టు ప్రారంభం
- జొన్నగిరికి స్వర్ణగిరిగా పేరు మార్పు



**కర్నూలు, జూన్ 24: మీడియా టుడే**
జొన్నగిరి గోల్డ్ మైన్‌లో బంగారం వెలికితీతతో రాయలసీమకు పూర్వ వైభవం రానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నవ్యాంధ్ర ముంగిట సువర్ణాధ్యాయం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. జొన్నగిరి గోల్డ్ మైన్ సీమ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ అవుతుందన్నారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి వద్ద రూ.405 కోట్ల పెట్టుబడితో స్థాపించిన 'జియో మైసూర్- జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రాజెక్టు'ను చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. జియో మైసూర్ - డెక్కన్ గోల్డ్‌మైన్స్, త్రివేణి ఎర్త్ మూవర్స్ సంస్థలు సంయుక్తంగా దీనిని నెలకొల్పాయి. అలాగే.. ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం గోల్డ్ మైన్ ప్రాంగణం, ప్రాసెసింగ్ యూనిట్, బంగారం శుద్ధి ప్లాంట్‌ను పరిశీలించారు. త్రివేణి ఎర్త్‌మూవర్స్ సంస్థ ఛైర్మన్ బి. ప్రభాకరన్, డైరెక్టర్ కార్తికేయన్ ఆయనకు మైనింగ్ మొదలుకొని బంగారం శుద్ధి చేసే మొత్తం ప్రక్రియను వివరించారు. జొన్నగిరి కేంద్రంగా ఉత్పత్తి చేసిన బంగారు బిస్కట్లు, బంగారాన్ని పరిశీలించారు. బంగారం శుద్ధి కోసం బంగారు ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని చంద్రబాబు పరిశీలించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. "దేశానికి సరిపడా బంగారం జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ నుంచే సరఫరా కానుంది. ఇది దేశానికి తలమానికం అవుతుంది." అంటూ ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**జొన్నగిరి ఇక.. స్వర్ణగిరి**
"జొన్నగిరి ఘనత ఈనాటికి కాదు. అశోకుడి నాలుగో రాజధాని అయిన స్వర్ణగిరే ఈనాడు జొన్నగిరిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, వజ్రాలతో నిండిపోయింది. ఇక్కడికి సమీపంలోని ఎర్రగుడిలోని అశోకుడి శిలాశాసనాలు ఈ ప్రాంత గత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. జొన్నగిరికి ఇక స్వర్ణగిరిగా నామకరణం చేద్దాం. 2047 నాటికి వికసిత్ భారత్ సాధన ప్రధాని మోదీ సంకల్పం. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆలోచన. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ సాకారంగా నిలవనుంది. దేశ అవసరాల కోసం 800 కిలోల బంగారం దిగుమతి చేసుకుంటున్నాం. కానీ జొన్నగిరిలో ఏడాదికి వెయ్యి కిలోల బంగారం ఉత్పత్తి కానుంది. దీని వల్ల విదేశీ మారక నిల్వలను కొంతవరకు కాపాడుకోవచ్చు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- హుజూర్‌నగర్ ఉప ఎన్నికల నాటి ఐదు కేసుల కొట్టివేత
- ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కేసుల్లో విముక్తి
- చట్టపరంగా ముగిసిన దీర్ఘకాల వివాదం



**హైదరాబాద్, జూన్ 24 మీడియా టుడే**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో నమోదైన ఐదు కేసులను తెలంగాణ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రేవంత్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పట్లో మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న ఆయనపై ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆరోపణలు వచ్చాయి. రిటర్నింగ్ అధికారి అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించారనే అభియోగాలతో పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. తనపై నమోదైన కేసులు చట్టపరంగా నిలబడవని పేర్కొంటూ రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసుల కొట్టివేత కోసం ఆయన ఐదు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై వాదనలు విన్న న్యాయస్థానం గత జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పు వెల్లడించిన హైకోర్టు, అన్ని కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. కేసులలో కొనసాగుతున్న న్యాయపరమైన ప్రక్రియను



రద్దు చేస్తూ రేవంత్ రెడ్డికి ఉపశమనం కల్పించింది. దీంతో చాలా కాలంగా కొనసాగుతున్న ఈ వ్యవహారానికి ముగింపు లభించినట్లైంది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఈ కేసులు రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారాయి. హైకోర్టు తాజా తీర్పుతో ముఖ్యమంత్రిపై ఉన్న న్యాయపరమైన భారం తొలగిపోయిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఎన్నికల నిబంధనల అమలు, ప్రచార అనుమతులు, ప్రజా సమావేశాల నిర్వహణ వంటి అంశాలపై ఈ తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఈ కేసులకు సంబంధించిన అన్ని న్యాయ ప్రక్రియలు ముగిసినట్లు స్పష్టమైంది.

### మహిళల సాధికారతకు

# సమిష్టి కృషి అవసరం

- కల్వకుంట్ల కవిత
- వెటా ఇండియా మహిళా సాధికారత సదస్సులో ప్రసంగం
- సమాజంలో మహిళలకు ఇంకా అనేక అడ్డంకులు
- మహిళల ఎదుగుదలకు కుటుంబం, ప్రభుత్వం, సమాజం తోడ్పడాలి

**హైదరాబాద్, జూన్ 24: మీడియా టుడే**
మహిళల సాధికారత కోసం ప్రభుత్వం, కుటుంబం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వెటా ఇండియా మహిళా సాధికారత కార్యక్రమంలో పాల్గొని ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మహిళలు ఎంత ప్రతిభ కనబరిచినా, ఎంత కష్టపడ్డా సమాజంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉద్యోగాలు, పదోన్నతులు, నాయకత్వ స్థానాల్లో మహిళలకు సమాన అవకాశాలు లభించడం లేదని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వివక్షను తొలగించేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు తమ లక్ష్యాలను నిర్దేశించుకున్న తర్వాత వెనక్కి తగ్గకుండా ముందుకు సాగాలని ఆమె సూచించారు. విజయాన్ని సాధించాలంటే ఆత్మవిశ్వాసం, పట్టుదల ఎంతో ముఖ్యమని చెప్పారు. మహిళలు ఉద్యోగాలు చేయడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేసిన కవిత, అయినప్పటికీ ఆ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కావడం లేదని అన్నారు. దీనికి కుటుంబాలు, సమాజం నుంచి తగిన ప్రోత్సాహం లేకపోవడమే కారణమని అభిప్రాయపడ్డారు.రాజకీయాలు, న్యాయరంగం, పరిపాలన సహా అనేక రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు ప్రతిభ చూపుతున్నప్పటికీ ఉన్నత స్థాయిలకు చేరుకునే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని చెప్పారు. సమాన అవకాశాలు కల్పించకుండా మహిళా సాధికారత సాధ్యం కాదన్నారు. సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలో యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కవిత సూచించారు. మహిళలపై ఉన్న పాత అభిప్రాయాలు, సామాజిక పరిమితులను అధిగమించి లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు ఒక్క రోజులో రాదని, ఆడ-మగ అనే తేడా లేకుండా అందరూ కలిసి పనిచేసినప్పుడే మహిళా సాధికారత నిజంగా సాధ్యమవుతుందని అన్నారు.



# ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

**అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలి**

**SIR కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**




**జగిత్యాల మీడియా టుడే- జూన్ 24**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత కోరారు. సర్ కార్యక్రమం అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు.బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూలికేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి నింపిన ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్‌ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బి ఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై శిక్షణ కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం-8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించి డబ్బు వసూలు, నకిలీ పత్రాల సృష్టి భూ ఆక్రమణ కేసుల్లో

# నిందితుడిని అరెస్టు చేసిన హైదరాబాద్ సిటీ పోలీస్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 24:**

హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్రమబద్ధంగా బెదిరించి డబ్బు వసూలు చేయడం, నకిలీ పత్రాలను సృష్టించడం, నేరపూరిత కుట్ర మరియు భూ ఆక్రమణలకు పాల్పడుతున్న నేరస్తుడిని చాదర్‌ఘాట్ పోలీసులు విజయవంతంగా అరెస్టు చేశారు.నిందితుడు మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్, వ్యాపారవేత్త, బండ్లగూడ (హైదరాబాద్) నివాసి. హైదరాబాద్‌లోని న్యూ మలక్‌పేటకు చెందిన శ్రీ మహమ్మద్ నజముద్దీన్ షాకిర్ ఒక ఫిర్యాదు చేశారు. +ఎవీజ అనుమతితో తన కుటుంబానికి చెందిన పూర్వీకుల స్థలంలో నిర్మాణం మొదలైన తర్వాత, మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ నకిలీ 'హిబానామా' (బహుమతి దస్తావేజు) పత్రాలు మరియు నకిలీ స్టాంప్ పేపర్లను ఉపయోగించి ఆ ఆస్తిపై తప్పుడు యాజమాన్య హక్కులను ప్రకటించాడని ఆయన ఆరోపించారు.ఈ వివాద సమయంలో, ఖుద్దూస్ తరపున వ్యవహరించిన సహ-నిందితుడు రాజా (ఏూ-2), ఫిర్యాదుదారుని రూ. 10 లక్షలు డిమాండ్ చేయడంతో పాటు, తప్పుడు క్రిమినల్ కేసులతో బెదిరించాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత, ఇద్దరు నిందితులు కలిసి ఫిర్యాదుదారుని భయపెట్టారు మరియు తమ డిమాండ్లు నెరవేర్చకపోతే హత్య కేసుల్లో ఇరికిస్తామని బెదిరించినట్లు తెలిసింది.ఆస్తులపై తప్పుడు యాజమాన్య హక్కులను ప్రకటించడానికి, అలాగే న్యాయపరమైన చిక్కులు మరియు తప్పుడు క్రిమినల్ కేసుల పేరుతో బెదిరించి డబ్బు వసూలు చేయడానికి నిందితుడు తరచుగా నకిలీ 'హిబానామా' పత్రాలను ఉపయోగించేవాడు. విచారణలో, అతను పలువురు బాధితుల నుండి సుమారు రూ. 40 లక్షలు వసూలు చేసినట్లు తేలింది. బెంగళూరుకు పారిపోయిన నిందితుడిని ప్రత్యేక పోలీసు బృందం గుర్తించి అరెస్టు చేసింది; తదుపరి చట్టపరమైన చర్యల కోసం అతన్ని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు.

# అడవి బిడ్డల ఆశాదీపం

**ఐటిడిఏలో మార్పుకు మారుపేరు బి. రాహుల్ - గిరిజన అభివృద్ధికి సరికొత్త దిశ.**

**'ఆదివాసీ వికాసరత్న'గా గుర్తింపు- దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా జాతీయ పురస్కారం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు , జూన్ 24(మీడియా టుడే):**

గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంటే కేవలం సంక్షేమ పథకాల అమలు మాత్రమే కాదని, సమగ్ర అభివృద్ధి ద్వారా సామాజిక మార్పు సాధ్యమని నిరూపించిన అధికారి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐఏఎస్. 2024 జూన్ 25న బాధ్యతలు స్వీకరించిన ఆయన, రెండేళ్ల కాలంలో విద్య, సంస్కృతి, ఉపాధి, క్రీడలు, పర్యాటకం, గిరిజన జీవనోపాధి రంగాల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రత్యేక గుర్తింపు పొందారు.గిరిజన సమాజ అభ్యున్నతికి అందించిన సేవలకు గుర్తింపుగా 25 ఆదివాసీ సంఘాలు ఆయనకు 'ఆదివాసీ వికాసరత్న' బిరుదును ప్రదానం చేశాయి. ఇటీవల దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా కేంద్ర ప్రభుత్వం నుంచి జాతీయ పురస్కారం అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనంగా నిలిచింది.

**విద్యలో వినూత్న సంస్కరణలు..**

గిరిజన విద్యార్థుల ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేందుకు 'ఉద్దీపకం' వర్క్‌బుక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాల్లో విద్యార్థుల పునాది బలోపేతానికి రూపొందించిన ఈ కార్యక్రమం విశేష ఫలితాలు ఇచ్చింది. ప్రస్తుతం 1 నుంచి 9వ తరగతి వరకు విస్తరించేలా ప్రత్యేక వర్క్‌బుక్స్ రూపకల్పన జరుగుతోంది.విద్యార్థుల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచి ఇతర విద్యాసంస్థల్లో కూడా అమలవుతోంది.

**పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి..**

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్త తరగతి గదులు, ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ డైనింగ్ హాళ్లు, స్టడీ హాళు నిర్మించి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించారు.ఐఐటీలు, నీట్, సెంట్రల్ యూనివర్సిటీలు వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందిన గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం, ల్యాప్‌టాప్‌లను అందించి ప్రోత్సహించారు.

**క్రీడల్లో గిరిజన ప్రతిభకు వేదిక..**

హాకీ, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ వంటి క్రీడలను గిరిజన విద్యాసంస్థల్లో ప్రవేశపెట్టి క్రీడాకారులకు శిక్షణ కల్పించారు. ఫలితంగా పలువురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.

**గిరిజన సంస్కృతికి చిరునామా**




భద్రాచలం ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి ద్వారా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేశారు. ఒకే ఏడాదిలో లక్షలాది మంది సందర్శకులను ఆకర్షించిన ఈ మ్యూజియం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.1 కోటి నిధులు మంజూరు చేసింది. ఈ కృషికి గాను 'బెస్ట్ రూరల్ టూరిజం అవార్డు' లభించింది.

**కోయ సంస్కృతి పరిరక్షణకు కృషి...**

కోయ భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అధికారిక కార్యక్రమాల్లో కోయ భాషకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు, కోయ గిరిజనుల కుటుంబ దైవాలు, పూర్వీకుల చరిత్రను నమోదు చేస్తూ 'ఇలవేల్పులు' గ్రంథాన్ని రూపొందించారు.

**భద్రగిరి మార్ట్‌తో గిరిజనులకు మార్కెట్....**

గిరిజన రైతులు, మహిళా సంఘాలు తయారు చేసే సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు 'భద్రగిరి మార్ట్'ను ఏర్పాటు చేశారు. అటవీ ఉత్పత్తులు, మిల్లెట్ ఉత్పత్తులు, గిరిజన మహిళల తయారీ వస్తువులు నేరుగా వినియోగదారులకు చేరేలా చర్యలు చేపట్టి గిరిజన కుటుంబాలకు అదనపు ఆదాయ మార్గాలను సృష్టించారు.

**జాతీయ స్థాయి గుర్తింపు..**

గిరిజన సంక్షేమం, విద్య, జీవనోపాధి, సంస్కృతి పరిరక్షణ రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గాను ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా బి. రాహుల్‌కు జాతీయ అవార్డు లభించింది. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా రూ.5 లక్షల నగదు పురస్కారంతో ఈ అవార్డును అందుకున్నారు.

**గిరిజన ప్రగతికి మార్గదర్శి ..**

గత రెండేళ్లలో భద్రాచలం ఐటిడిఏను కేవలం ప్రభుత్వ కార్యాలయంగా కాకుండా గిరిజన అభివృద్ధికి కేంద్రబిందువుగా తీర్చిదిద్దడంలో బి. రాహుల్ కీలక పాత్ర పోషించారు. విద్య, ఉపాధి, సంస్కృతి, పర్యాటకం, క్రీడలు, ఆర్థిక స్వావలంబన వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

# లబ్ధిదారులు డబుల్ బెడ్ రూంలో ఉండాల్సిందే

**అధికారుల ఆకస్మిక తనిఖీలు - నివాసం లేని వారి ఇళ్లు రద్దు. - కమిషనర్ ప్రకటనతో ఆందోళనలో లబ్ధిదారులు..**

**సమస్యలకు పుట్టినిల్లుగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ- మురుగునీరు, చెత్తాచెదారంతో సహజీవనం..**

**రవాణా సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్న లబ్ధిదారులు.. - సాయంత్రం ఆరు దాటితే నడవాలంటే భయపడుతున్న మహిళలు..**

**తాగుబోతులకు అడ్డాగా మారిన డబుల్ బెడ్ రూమ్ కాలనీ**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 24**

జగిత్యాల జిల్లా కేంద్రమైన జగిత్యాల మున్సిపల్ పరిధిలోని నూకప ల్లి శివారులో పేదల కోసం సుమారు 4520 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మిం చారు. ఇందులో 4200 ఇళ్లను లబ్ధి దారులకు కేటాయించారు.మున్సిపల్ కమిషనర్ ప్రకటనతో డబుల్ బెడ్రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇళ్లలో ఉండాల్సిందే. అధికారులు వచ్చి తనిఖీలు చేస్తారు. లేని యడల ఇండ్లు రద్దు చేస్తామని తెలిపారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం డబుల్ బెడ్రూం ఇళ్లల్లో అనేక సమస్యలున్నాయి. పూర్తిస్థాయిలో మంచినీరు, స్కూల్ లేదు. సమీకృత మార్కెట్ లేకపోవడంతో అక్కడ ఉండేందుకు లబ్ధిదారులకు ఇబ్బందికరంగా మారింది. అధికారుల ఒత్తిళ్లతో డబుల్ బెడ్రూం ఇళ్లకు వెళ్లినప్పటికీ అక్కడ ఉండాలంటే అనేక ఇబ్బందులున్నాయి. చాలామంది జీవనోపాధి కోసం పట్టణంలోనే చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీరు డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్లి జగిత్యా లకు రావాలంటే ప్రయాణ భారంతోపాటు, అధిక ఖర్చు అవుతుంది. పిల్లలను స్కూళ్లకు పంపాలన్నా ఆటో ఖర్చులు, మార్కె టకు వెళ్లి కూరగాయలు తెచ్చుకుందామన్నా అదనపు భారం పడుతుంది. అధికారులు స్పందించి రవాణా సౌకర్యంతో పాటు, స్కూల్స్, మార్కెట్లు ఏర్పాటు చేసేలా చూడాలి కానీ వారి ఇళ్లను రద్దు చేయడం సమంజసం కాదంటున్నారు.ఏదైనా ప్రమాదం జరిగే 108 వచ్చే పరిస్థితి లేదు. ఫోన్ చేయటానికి ఫోన్ సిగ్నెల్ ఉండదు. సరైన డ్రైనేజ్, రోడ్ లు లేవు మహిళలకు రక్షణ లేదని ఒక పోలీసు అధికారి లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు..

# ఐటీ కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్

**రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 24:**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. సర్వే నంబరు 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో అత్యంత విలువైన భూమిని కాజేయాలని కొంతమంది ప్రయత్నించారు. అక్కడ రెండు తాత్కాలిక షెడ్డులు వేసి ఒక గదిని కూడా నిర్మించారు.5 ఎకరాల చుట్టూ రేకుల షీట్లతో ప్రహరీ కూడా నిర్మించే క్రమంలో హైడ్రాకు రెవెన్యూ శాఖ నుంచి ఫిర్యాదు అందింది. ఎన్నో ఏళ్లుగా ఈ భూమి తనదిగా చెబుతూ ఎవరినీ అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితుల్లో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. రెండు తాత్కాలిక షెడ్డులతో పాటు.. నిర్మించిన గదితో పాటు ఫెన్సింగ్‌ను హైడ్రా తొలగించింది. మొత్తం ఆక్రమణలు తొలగించిన తర్వాత 5 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ భూమి విలువ దాదాపు రూ. వెయ్యికోట్ల వరకూ ఉంటుందని అంచనా.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- నిర్వహణ పనుల నేపథ్యంలో విద్యుత్ నిలిపివేత**

**- ఉదయం నుంచి సాయంత్రం వరకు వేర్వేరు సమయాల్లో సరఫరా నిలిపివేత**

**- వినియోగదారులు సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి**

**ఉప్పల్, జూన్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**

అత్యవసర నిర్వహణ పనుల కారణంగా గురువారం (జూన్ 25) పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చిలుకానగర్ ఆపరేషన్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.హేమా నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ పరిధిలో సాయి భవాని నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్య నగర్, వాసవి నగర్, అనుశ్రీ నగర్, నార్త్ బాలాజీ హిల్స్, సప్తగిరి కాలనీ, తిరుమల మెడోస్, హేమా నగర్, లక్ష్మీ గణపతి కాలనీ, సాన్వి హైట్స్ ప్రాంతాలు ఉన్నాయి.అలాగే మల్లికార్జున్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ పరిధిలో నాయిగూడ, చిలుకానగర్, బొడ్డురాయి ప్రాంతం, మల్లికార్జున్ నగర్, శివాలయం ప్రాంతం, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, న్యూ రామ్‌నగర్, కుమ్మరికుంట, మర్రిచెట్టు ప్రాంతాలు ఉన్నాయి.విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని చిలుకానగర్ ఆపరేషన్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కోరారు.00

# పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం ఆనందదాయకమని :సర్పంచ్ విద్యాధర్

**జగదేవపూర్: జూన్ 24, (మీడియా టుడే)**



జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ చింతల విద్యాధర్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అమరేందర్ రెడ్డి, కొండయ్య, నరసింహులు, కర్ణాకర్, బాలరాజ్, కనకయ్య, అశోక్, వార్డ్ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామాభివృద్ధికి సమన్వయ కమిటీ ఏర్పాటు



**జగదేవపూర్ : జూన్24, మీడియా టూడే,**

జగదేవపూర్ మండలం కొత్తపేట గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ జ్యోతి మహేష్ అధ్యక్షతన గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధిని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, యువజనాభివృద్ధి, రైతు సంక్షేమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు 8 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా తుమ్మల మహేష్, ఉపాధ్యక్షుడిగా జంగా ఆంజనేయులు, కార్యదర్శిగా శ్రీలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ మేనేజర్ మంజుల రెడ్డి, ఉపసర్పంచ్ అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మహిపాల్, వెంకటమ్మ, మహేష్, బాలమణి, మానస, నవనీత, శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్ మాధవి, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నకు గల షాప్ నెంబర్ వన్ తో పాటు 11 లకు బహిరంగ వేలం

**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం (పర్ణశాల**

**ఇందిరానగర్ కాలనీ, ఖమ్మంపట్టణం మరియు జిల్లా**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి:**

శ్రీ సీతారామచంద్ర స్వామి (పర్ణశాల )దేవస్థానమునకు గల షాప్ నెం.1 మరియు 11లను బహిరంగ వేలం ద్వారా కిరాయికి యిచ్చుటకు గాను ది.29.06.2026 సోమవారం ఉదయం 11.00 గం॥కు బహిరంగవేలంనిర్వహించబడునుప్రతి షాపుకు టెండరు షెడ్యూలులో చూపిన విధముగా డిపాజిట్ చెల్లించవలయును. ఇట్టి డిపాజిట్ను డి.డి.లేదా నగదు బకాయిదారులు పాటలో రూపములో చెల్లించి పాటలో పాల్గొనవలయును. గతంలో బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు. మిగిలిన షరతుల వివరములకు ఆలయము నందు సంప్రదించి తెలుసుకొనగలరు. ఈ వేలంపాటను వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు లేదా నిలుపుదల చేయుటకు దేవస్థానము,కార్యనిర్వహణాధికారి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (పర్ణశాల), ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం పట్టణం, వారికి అధికారం కలదు. అని తెలియజేయ నైనది.

## పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన శెట్టి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**



ఖమ్మం నగరం 3 టౌన్ ప్రాంతానికి చెందిన కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు – వల్లి కుమారి ల కుమార్తె కాంతిశ్రీ వివాహ వేడుక స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ నందు జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు.అనంతరం తనికెళ్ళ గ్రామానికి చెందిన ముప్పిడి జనార్ధనరావు – శ్రీమతి పద్మావతి ల కుమారుడు రవితేజను ఈ ఉదయం వారి స్వగృహం నందు పెళ్లి కొడుకు చేస్తున్న సందర్భంగా కాబోయే నూతన వరుడికి అక్షింతలు వేసి ఆశీర్వదించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, బండి లక్ష్మీ నారాయణ, యాస మునేశ్వరరావు మరియు బండి చిన్న వెంకయ్య తదితరులు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్.,

**ఒక్కసారి డ్రగ్స్‌కు బానిసైతే జీవితమే చీకటి**

**విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం పెంపొందించడమే పోలీస్ లక్ష్యం**

**విద్యార్థుల్లో చైతన్యం కోసం షీ టీం, భరోసా, ఏహెచ్‌టీయూ, ప్రత్యేక కార్యక్రమం**

**వ్యాసరచన, చిత్రలేఖన పోటీల ద్వారా వినూత్న అవగాహన కార్యక్రమం**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 24**



వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డ్రగ్స్, మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో షీ టీం, భరోసా కేంద్రం, ఏహెచ్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్., విద్యార్థులతో కలిసి వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను పరిశీలిస్తూ స్నేహపూర్వకంగా సంభాషించారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై వాటి ప్రభావం గురించి విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ...విద్యార్థి దశ జీవితాన్ని తీర్చిదిద్దే అత్యంత విలువైన దశ. ఈ సమయంలో మంచి అలవాట్లు, ఉన్నత లక్ష్యాలు, క్రమశిక్షణ అలవరచుకుంటే భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగవచ్చు. కానీ మాదకద్రవ్యాలు అనే మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తూ సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది. డ్రగ్స్ ఒక వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, అతని కుటుంబాన్ని, విద్యను, లక్ష్యాలను, ఆర్థిక పరిస్థితిని, చివరకు జీవితాన్నే చీకటిలోకి నెట్టివేస్తాయి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ నిర్మాతలు. అందుకే ప్రతి విద్యార్థి డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండటంతో పాటు తన స్నేహితులను, కుటుంబ సభ్యులను కూడా ఈ దుర్వ్యసనం నుంచి కాపాడే బాధ్యత తీసుకోవాలి. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది. పుస్తకాలు, క్రీడలు, కళలు, సృజనాత్మక కార్యక్రమాలు యువతను విజయ మార్గంలో నడిపిస్తాయి. కానీ డ్రగ్స్ వ్యసనం యువతను నేరాలు, హింస, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యల వైపు నడిపిస్తుంది. అందుకే ప్రతి విద్యార్థి 'నా కలలు -- నా భవిష్యత్తు -- నా బాధ్యత' అనే భావనతో ముందుకు సాగాలి. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పనిచేసినప్పుడే ఈ సామాజిక సమస్యను పూర్తిగా నిర్మూలించగలం. వనపర్తి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరుతున్నాను.'డ్రగ్స్‌కు నో చెప్పండి... జీవిత విజయాలకు యెస్ చెప్పండి. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మీ తల్లిదండ్రులకు, సమాజానికి గర్వకారణంగా నిలవండి' అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, ఏ హెచ్ టి యు ఎస్సై,అంజద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శివాజీ మరియు అధ్యాపకులు భరోసా, ఏ హెచ్ టి యు, షీ టీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వాహనాల రద్దీ అధికంగా ఉన్న ప్రధాన కూడళ్లను పరిశీలించిన అదనపు ఎస్పీ : రాజేష్ మీనా, ఐపీఎస్.,

**ప్రజలకు సులభ రాకపోకలే లక్ష్యం ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యేక చర్యలు**

**ట్రాఫిక్ అంతరాయాల నివారణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం**

**సమస్యల మూలాలను గుర్తించి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించిన అదనపు ఎస్పీ**

**వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, ప్రమాదాలను నివారించడం, ప్రజలకు సులభమైన రాకపోకలను కల్పించడం పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ లిరాజేష్ మీనాఐపీఎస్.,లిఅన్నారు**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి**



వనపర్తి జూన్ -24: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు వనపర్తి పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ సమస్యలను గుర్తించి, ప్రజలకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన రాకపోకలను కల్పించేందుకు జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్మీనా, ఐపీఎస్., బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ గార్లతో కలిసి అంబేద్కర్ చౌరస్తా, ఓల్డ్ యూకో బ్యాంక్ టర్నింగ్, గాంధీచౌక్, పాలిటెక్నిక్ జంక్షన్ తదితర ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రధాన కూడళ్లను సందర్శించి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు.ట్రాఫిక్ సమస్యలకు దారితీస్తున్న కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న అదనపు ఎస్పీ, రహదారుల విస్తరణ, పార్కింగ్ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో అవసరమైన మార్పులు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, ట్రాఫిక్ సిబ్బంది వినియోగం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ.. వాహనదారులు తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. రహదారులపై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు మరియు ట్రాఫిక్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద అనవసరంగా వాహనాలను నిలిపివేయకుండా, నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలని, రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదని సూచించారు. అత్యవసర సేవల వాహనాలకు దారి ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యతని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - -జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహణ**

**-డూప్లికేట్ ఓటర్ల గుర్తింపునకు ఈఆర్‌వో నెట్ ద్వారా ప్రత్యేక పరిశీలన**

**-ఎస్ఐఆర్‌పై పాత్రికేయుల సందేహాలన్నింటికీ సమాధానాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) శిక్షణలు నిర్వహించడంతో పాటు అవసరమైన పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారంలు రెండు అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఒక ఫారం బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయపడతారని, ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఏలు బీఎల్‌వోలతో కలిసి వెళ్లవచ్చని తెలిపారు. బీఎల్‌వోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించగా, బీఎల్ఏలు తమ రాజకీయ పార్టీలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు.విదేశాల్లో, ఇతర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు, సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని, లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత బీఎల్‌వోకు వివరాలు అందించవచ్చని తెలిపారు.జూలై 31న ముసాయిదా ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని, ఓటరు పేరు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలపై ఆగస్టు 30, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అన్ని అభ్యంతరాలను సెప్టెంబర్ 28, 2026 నాటికి పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు.ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలో వివరించే ట్యుటోరియల్ వీడియోలను సిద్ధం చేశామని, ఫారాలతో పాటు వివరణాత్మక కరపత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు.మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కూడా తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. మ్యాపింగ్ అనేది కేవలం ప్రీ-ఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రమేనని, ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయడానికే అది ఉపయోగమని, అది ఫారానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు.2002 ఎస్ఐఆర్ జాబితాలో దేశంలోని ఎక్కడైనా ఓటు నమోదై ఉన్నట్లయితే ఆ వివరాలను ప్రస్తుతం ఇవ్వవచ్చని తెలిపారు. ముఖ్యంగా వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని అన్నారు. 2002 ఎస్ఐఆర్ ఓటు ఆధారంగా ఆరుగురు కుటుంబ సభ్యులను అనుసంధానం చేయవచ్చని వివరించారు.డూప్లికేట్ ఓటర్లను గుర్తించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒకే పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాలతో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి, బీఎల్‌వోలు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ తాజా సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి సందేహానికి సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇది ఎనిమిదవ ఎస్ఐఆర్ కార్యక్రమమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను క్లియర్ గా ఉంచేందుకు ఎస్ఐఆర్ ఉపయోగపడుతుందని వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండవని స్పష్టంచేశారు. ఫారం సమర్పించిన ఓటరు పేరును నిబంధనల ప్రకారం తొలగించబోమని వెల్లడించారు.అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివిధ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

**- 24 గంటల్లో పరిశుభ్రత చర్యలు పూర్తి చేయాలని ఆదేశం**

**- ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై క్షేత్రస్థాయి తనిఖీ**



**అశ్వాపురం, జూన్ 24(మీడియా టుడే):**

అశ్వాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృతంగా పర్యటించి గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గొందిగూడెం గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాలను పరిశీలించారు.కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్లు దుమ్ము, ధూళితో అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో సూచనలు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత కంప్యూటర్ ఇన్‌స్పెక్టర్ కాంట్రాక్టును రద్దు చేయాలని ఆదేశించారు. వంటశాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని గుర్తించి హాస్టల్ వార్డెన్‌కు వివరణ కోరారు. పరిశుభ్రత లోపాలు, మెనూ అమలులో నిర్లక్ష్యంపై మెమో జారీ చేయాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాలల్లో 24 గంటల్లో పూర్తిస్థాయిలో పరిశుభ్రత చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.అనంతరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి హాజరు, మధ్యాహ్న భోజన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. తర్వాత ఎలకలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి వివరాలను ఖచ్చితంగా యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అశ్వాపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన 3,448 దరఖాస్తుల్లో 2,075 సర్వేలు పూర్తయ్యాయని, 409 గుడిసెలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

**పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాంలి - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లి - అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే, జూన్ 24**

: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు నైపుణ్యాల ప్రదర్శనకు డ్యూటీ మీట్ ఉత్తమ వేదిక

**జిల్లా స్థాయి 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 ప్రారంబించిన అదనపు ఎస్పీ చంద్రయ్య**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 24**



: పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో మరింత సమర్థవంతంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం అత్యంత అవసరమని, నేర దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణ వంటి అంశాల్లో నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహిస్తున్న జిల్లా 3వ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్--2026 కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ప్రారంభించారు ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ....పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్ సాంకేతికతలు, నేర పరిశోధనలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై అవగాహన పెంపొందించేందుకు డ్యూటీ మీట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి, సిబ్బంది చట్టాలపై సంపూర్ణ అవగాహనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.నేరస్థులను శాస్త్రీయ ఆధారాలతో న్యాయస్థానంలో దోషులుగా నిరూపించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పోలీస్ డ్యూటీ మీట్ ద్వారా పోలీసు అదికారులు సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, అనుభవాలను పంచుకోవడానికి, వినూత్న ఆలోచనలను పరస్పరం మార్పిడి చేసుకునేందుకు చక్కటి వేదిక అని అన్నారు. ఈడ్యూటీ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్స్,యాంటీ-సబోటేజ్ చెకింగ్, మరియు కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయన్నారువివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని అదేవిధంగా జాతీయ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు విశేష గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల పోలీసు అధికారుల మధ్య సమన్వయం, సహకారం, వృత్తిపరమైన అనుభవాల మార్పిడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు,సి.ఐ రవి, నాగేశ్వరరావు, రవిందర్, వెంకటేష్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు, ఆర్.ఐ.ఎస్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరుకు డిప్‌సైడ్ బ్లాక్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులే జీవనాడి

**- "సేవ్ మణుగూరు"నినాదం కాదు...అవసరం - 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు..**

**- 40 ఏళ్ల ఉపాధికి భరోసా - - ఏఐటీయూసీ ఉద్యమ బాటలో.. ఇతర కార్మిక సంఘాల వైఖరి ఏమిటి..?**

**- ఏరియాను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి. సత్యనారాయణ.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 24(మీడియా టుడే):**
మణుగూరు ప్రాంత భవిష్యత్తు, వేలాది మంది కార్మికుల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి ప్రాజెక్టుల కొనసాగింపుపై ఇప్పుడు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలన్న డిమాండ్, మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అనుమతులు మంజూరు చేయాలన్న ఉద్యమం క్రమంగా ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటున్నప్పటికీ, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాలు ఇప్పటివరకు స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే పీకేఓసీ డీప్‌సైడ్ ప్రాజెక్టులో 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 40 సంవత్సరాల జీవితకాలం, 6.25 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి పెంపు ప్రతిపాదనలు ఉండగా, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు కూడా భవిష్యత్ ఉత్పత్తి, ఉపాధి అవకాశాల దృష్ట్యా కీలకంగా మారింది. ఈ రెండు ప్రాజెక్టులు మణుగూరు ప్రాంత ఆర్థిక, సామాజిక వ్యవస్థకు జీవనాడిగా నిలుస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.మౌనంగా అధికార పార్టీ....పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులకు అనుమతులు వేగవంతం చేయాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకత్వం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడం కార్మిక వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.డైరెక్టర్ దృష్టిలో డిప్‌సైడ్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులు...మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి. సత్యనారాయణ కేకేచ్‌పీ, పీకేఓసీ-2 గనులను సందర్శించి ఉత్పత్తి, రవాణా వ్యవస్థలపై సమీక్ష నిర్వహించారు. పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ వేలం ప్రక్రియ, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు, భవిష్యత్ ఉత్పత్తి అవసరాలపై అధికారులు ఆయనకు వివరించారు. మణుగూరు ప్రాంతంలో మరో 15-20 సంవత్సరాల పాటు ఉత్పత్తి కొనసాగాలంటే ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులు అత్యంత కీలకమని అధికారులు వివరించగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి వ్యవస్థలను బలోపేతం చేయాలని డైరెక్టర్ సూచించినట్లు తెలిసింది.ఇతర యూనియన్లు ఏ వైఖరి అవలంబిస్తాయి..?ఏఐటీయూసీ ఇప్పటికే "సేవ్ మణుగూరు" నినాదంతో ఉద్యమ బాట పట్టగా, మిగతా కార్మిక సంఘాలు కూడా ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఉత్పత్తి, రవాణా, సంక్షేమ అంశాలపై మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల ఉపాధి, కొత్త ప్రాజెక్టుల సాధన, ప్రాంత మనుగడ వంటి అంశాలపై కూడా అన్ని యూనియన్లు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది.ఇది ఒక్క సంఘం పోరాటం కాదు.. ప్రాంత భవిష్యత్తు కోసం ఉద్యమం..మణుగూరు మనుగడకు సంబంధించిన ఈ అంశం కేవలం కార్మిక సంఘాల సమస్య మాత్రమే కాదని, వేలాది కుటుంబాల జీవనాధారానికి సంబంధించిన అంశమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు, యువజన సంఘాలు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.మరో ఇల్లందు.. మరో కొత్తగూడెం కాకూడదంటే..!గతంలో గనుల ఉత్పత్తి తగ్గడం, కొత్త ప్రాజెక్టులు లేకపోవడం వల్ల ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులను మణుగూరు ఎదుర్కోకూడదంటే ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు గుర్తుచేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం సింగరేణి కార్మికులపైనే కాకుండా వ్యాపారులు, రవాణా రంగం, చిన్న చిన్న ఉపాధి రంగాలు, విద్యాసంస్థలు, వైద్య రంగం సహా మొత్తం ప్రాంత ఆర్థిక వ్యవస్థపై పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.'మన బొగ్గు మనకే' అనే నినాదం బలపడుతోంది..మణుగూరు ఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఇతర సంస్థలకు అప్పగించరాదనే డిమాండ్ బలపడుతోంది. 135 సంవత్సరాల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ చేతుల్లోనే ఈ బొగ్గు సంపద ఉంటే స్థానికులకు ఉపాధి, ప్రాంతానికి అభివృద్ధి, రాష్ట్రానికి ఆదాయం లభిస్తుందని కార్మిక వర్గాలు, ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.సేవ్ మణుగూరు సాధ్యమవ్వాలంటే..?- పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరగాలి. మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అవసరమైన పర్యావరణ, అటవీ అనుమతులను వేగవంతం చేయాలి. అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలి. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఢిల్లీ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభావిత గ్రామాల పునరావాసం, పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన విధానాలు అమలు చేయాలి. ప్రజా సంఘాలు, వ్యాపారవేత్తలు, మేధావులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలి.ణుగూరు కోసం ఎవరు ముందుకొస్తారు..?మణుగూరు భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమవుతున్న ఈ సమయంలో రాజకీయ భేదాలు, సంఘాల మధ్య విభేదాలు పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వస్తారా..? అధికార పార్టీ నాయకత్వం స్పందిస్తుందా..? ఇతర కార్మిక సంఘాలు ఉద్యమంలో భాగమవుతాయా..? ప్రజా సంఘాలు, వ్యాపార వర్గాలు తమ గళాన్ని వినిపిస్తాయా..? అనే ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది.ఎందుకంటే.. .సింగరేణి ఉంటేనే మణుగూరు ఉంటుంది..మణుగూరు ఉంటేనే వేల కుటుంబాల భవిష్యత్తు ఉంటుంది..అందుకే "సేవ్ మణుగూరు" ఇప్పుడు ఒక నినాదం కాదు... కాలానుగుణ అవసరం.

# గీతంలో సీనియర్ రీసెర్చ్ ఫెలో అవకాశం

**జూలై 10లోగా దరఖాస్తు చేసుకోవాలి, 14న ఇంటర్వ్యూలు**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 24 :**
భారత ప్రభుత్వ అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) నిధులు సమకూర్చే ప్రాజెక్టు కింద, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్) పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఫార్మాస్యూటిక్స్ విభాగానికి చెందిన డాక్టర్ భబానీ శంకర్ సతపతి నేతృత్వంలోని 'నిరోధక యోని బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా స్థానికీకరించిన లక్షిత విధానంగా క్లిండామైసిన్ నానోపార్టికల్స్ తో అనుసంధానించిన కైటోసాన్-సియాలిల్ లాక్టోస్ జెల్ స్కాఫోల్డ్: ప్రీ-క్లినికల్ సమర్థత ధ్రువీకరణ' అనే పరిశోధన ప్రాజెక్టు కింద ఈ పోస్టు అందుబాటులో ఉందని తెలియజేశారు. ఫార్మాస్యూటిక్స్ లేదా ఫార్మకాలజీలో ఎం.ఫార్మ్ డిగ్రీతో పాటు తొలి శ్రేణిలో ఉత్తీర్ణత, బలమైన అకడమిక్ రికార్డు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. పాలిమెరిక్ లేదా లిపిడ్ నానోడ్రగ్ క్యారియర్ ఫార్ము లేషన్ అభివృద్ధి, జంతువుల నిర్వహణ, యాంటీమైక్రోబయల్ పరీక్ష, విశ్లేషణాత్మక పరికర సాంకేతికతలు, ఇండెక్స్ జర్నల్స్ లో సంబంధిత ప్రచురణలలో పరిశోధన అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం తాత్కాలికమైనదని, ప్రారంభంలో ఒక ఏడాది ఉంటుందని పేర్కొన్నారు. సంతృప్తికరమైన పనితీరు ఆధారంగా మూడేళ్ల వరకు పొడిగించవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.42 వేల ఫెలోషిప్ తో పాటు వర్తించే ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) కూడా లభిస్తుందని తెలిపారు. దరఖాస్తు తేదీ నాటికి గరిష్ట వయో పరిమితి 28 సంవత్సరాలు ఉండాలని, భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ తాజా సీవీ, మార్కుల ధ్రువీకరణ పత్రాలు, జీపీఏటీ/ఎన్ఈటీ అర్హత ధృవీకరణ పత్రం (ఉంటేనే), స్వీయ ప్రచురిత ప్రతాలు (ఏవైనా ఉంటే).. అన్నింటినీ కలిపి ఒకే పీడీఎఫ్ ఫైలుగా బిఎస్ఏటిఏటిఏగీతం. ఎడ్యు కు ఈమెయిల్ చేయాలన్నారు. దాని సబ్జెక్ట్ లైన్లో " అప్లికేషన్ ఫర్ ఎస్ఆర్ఎఫ్ పొజిషన్ అండర్ ఏఎన్ఆర్ఎఫ్ ప్రాజెక్ట్ " అని పేర్కొన్నాలని స్పష్టీకరించారు. దరఖాస్తులను జూలై 10వ తేదీలోగా సమర్పించాలని, జూలై 14న ఇంటర్వ్యూలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు మాత్రమే ఈమెయిల్ సమాచారం పంపుతామని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 24 :**
అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని వీరారెడ్డి కాలనీలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల సమస్యల పరిష్కారం కోసం మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మరోసారి చొరవ తీసుకున్నారు. గతంలో తాను చైర్మన్‌గా ఉన్న సమయంలోనే ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి గుర్తు చేస్తూ, కాలనీ ప్రతినిధులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ, "గతంలోనే కాలనీ లో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశాను వాసుల ఇబ్బందులను గుర్తించి డ్రైనేజీ మరియు రోడ్ల అభివృద్ధి కోసం ప్రపోజల్స్ సిద్ధం చేశాను. అయితే అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నందున, కాలనీ అధ్యక్షుడు రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణు, కమిటీ సభ్యులు ఆదిత్య, మాణిక్ రెడ్డి, మధు, దేవార్జున్, పోలిరెడ్డి, బంగారు రాజులతో కలిసి ఎమ్మెల్యేని కలిసి, ఆ పాత ఫైళ్లను, ప్రతిపాదనలను మరోసారి ఆయన దృష్టికి తీసుకెళ్లాము" అని పేర్కొన్నారు. కాలనీ వాసుల కష్టాలను స్వయంగా విన్న



ఎమ్మెల్యే, ఆ ప్రతిపాదనల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గతంలోనే ప్రణాళికాబద్ధంగా రూపొందించిన ఈ పనులను తక్షణమే పట్టాలెక్కించాలని మాజీ చైర్మన్ కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. "ప్రజల సౌకర్యార్థం గతంలోనే ప్రపోజల్స్ సిద్ధం చేయడం అభినందనీయం. దీనిపై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, నిధులను కేటాయించి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకుంటాను. వీరారెడ్డి కాలనీలో డ్రైనేజీ, రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం" అని కాలనీ వాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కాలనీ అభివృద్ధి పట్ల మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి చూపిస్తున్న నిరంతర చొరవపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందనతో తమ కాలనీలో త్వరలోనే మార్పు వస్తుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జగదీష్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారంగా మారుస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్**




**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే;**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హాలియా శ్రీ చైతన్య పాఠశాల ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ ఖమ్మం శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ,విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో బుక్స్, యూనిఫాం పేరుతో వేలకు వేలు దండుకున్నారని అన్నారు.ఈ పాఠశాలల మీద విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, ఫీజులు కట్టని విద్యార్థులను తరగతులకు అనుమతించకుండా వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వారు వాపోయారు. శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు,తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపడం దారుణమని,ఇటువంటి విద్యా దోపిడీని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు.కానీ నేడు కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మారుస్తున్నాయి. ముఖ్యంగా శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతూ,ఫీజుల పేరుతో తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించడంతో పాటు, విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకువచ్చి, విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టాలని డిమాండ్ చేశారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్ కోరే రమేష్ వర్షిత్ నాగరాజు వెంకట్ రవి సాయి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎం.వి.ఐ రోహిత్ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 24 :**



బాల్కొండ ప్రాంతంలో పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఆటో రిక్షాలపై తనిఖీలు నిర్వహించగా, ఒక ఆటో రిక్షా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఎఫ్.సి. లేకుండా నడుపుతూ, అనుమతికి మించి విద్యార్థులనురలిస్తున్నట్లు గుర్తించడంతో ఆ వాహనం పై వి.సి.ఆర్ జారీ చేసి, బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేయడం తరలించడం జరిగింది.మిగతా ఆటో రిక్షాల పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ, విద్యార్థులను అనుమతించిన సీట్ల సామర్థ్యానికి మించి తరలించరాదని అన్ని ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని లేనిచో ఇస్తానుసారంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

**జూన్ 24 మీడియా టుడే**



తాంద్ర(జి ) గ్రామంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగహన కార్యక్రమంనిర్మల్ జిల్లా యస్పి డా,, జానకీ షర్మిల ఖ్రూ గారి ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం తాంద్ర (జి )గ్రామంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ..నేటి యువత మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. యువత ఎటువంటి దురాలవాట్లకు బానిస కాకుండా ఉండాలని చెప్పారు..ఈ కార్యక్రమం లో తాంద్ర(జి )సర్పంచ్ వెన్నెల నర్సయ్య, పంచాయతీ సెక్రటరీ రఘు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

**ప్రభుత్వ కళాశాలలలో ప్రవేశాలు పెరగాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 24)**
విద్యార్థినిలు చదువులు మధ్యలో ఆపేయకుండా ఉన్నత లక్ష్యాలతో ముంద ుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పలు తరగతి గదుల్లోని విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. ఎంతమంది ఇంప్రూవ్మెంట్ కోసం సప్లమెంటరీ పరీక్షలను రాసారని అడిగారు. విద్యార్థులు నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక సాధన చేయాలన్నారు. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీకి సంబంధించిన ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటేలా ప్రత్యేక తరగతులు నిర్వహించి, శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులను ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, రాత పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలలలో ప్రవేశాలు పెరగాలని, అడ్మిషన్స్ కోసం వచ్చే విద్యార్థులను కళాశాలలో చేర్చుకోకుండా వేరే విద్యాలయాలకు రేఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.కలెక్టర్ కళాశాల పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డిజిటల్ బోర్డులను తరగతి గదుల్లో ఇన్స్టాల్ చేయించి వినియోగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామన్నారు. ఈ పర్యటనలో డిఐఈఓ హృదయ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, అధ్యాపకులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు నట్టే సైదయ్యను పరామర్శించిన ఒంటెద్దు నరసింహారెడ్డి

**ప్రమాదంలో గాయపడిన నాయకుడికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 24:**
మండల పరిధిలోని గంగానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నట్టే సైదయ్యను హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి బుధవారం పరామర్శించారు.ఇటీవల బిఆర్ఎస్ పార్టీ సమావేశం ముగించుకొని హుజూర్నగర్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో రాయినిగూడెం సమీపంలోని భానుచందర్ రైస్ మిల్లుకు సంబంధించిన రేకులు కాళ్లపై పడటంతో నట్టే సైదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు కాళ్లు విరగడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అమ్మ హాస్పిటల్‌లో ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు.చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న నట్టే సైదయ్యను ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నట్టే సైదయ్యకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ చనబోయిన సైదులు, పిచ్చిరెడ్డి, గుర్రం మార్కండేయ, భరత్, సుందర్ తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి

## డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## సంచార కేంద్రం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.



**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 24)**

మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో, మోవో స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో గట్టు మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనం వద్ద మహిళా సంచార కేంద్రం ప్రారంభోత్స కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా గట్టు మండలంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నాలుగు ఎలక్ట్రికల్ స్కూటీలు, ఒక ఆటో, సైకిల్ ను కొనుగోలు చేసి డ్రైవింగ్ లో కిశోర బాలికలు మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. మహిళలు డ్రైవింగ్ నేర్చుకునేందుకు వారి కుటుంబ సభ్యులు ప్రోత్సహించి, సహకరించాలని కోరారు. మహిళా సమాఖ్య తరపున ఈ వాహనాలను అద్దెకు ఇచ్చి కూడా సభ్యులు ఆదాయం పొందవచ్చన్నారు.మహిళా సంఘాలు ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు,తదితర కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ ఇంక్లూజివ్ లైవ్లీహుడ్ ప్రోగ్రాంకు జిల్లాలో అత్యంత వెనుకబడ్డ గట్టు మండలంను ఎంపిక చేసినందున ఇక్కడి 14 గ్రామాల్లో 1033 కుటుంబాలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఈ కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే కాక ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలను కూడా ఇప్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన మోవో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు గట్టు మండలంలో వలసలు ఎక్కువగా ఉండేవని, ప్రజలు పేదరికంతో ఇబ్బంది పడే వారని, ప్రస్తుతం ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. మహిళల సాధికారత, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గట్టు ప్రాంత మహిళల సంక్షేమం, రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం మహిళా మొబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని, గట్టు మండలంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే వాహనాలను ప్రారంభించి,ఆటోలో కాసేపు ప్రయాణించారు.

### స్త్రీ శక్తి భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ సమీపంలో అసంపూర్తిగా నిర్మించబడ్డ స్త్రీ శక్తి భవనాన్ని పరిశీలించారు. అలాగే పలువురు విద్యార్థులు చుట్టుపక్కల వివిధ ప్రభుత్వ విద్యాలయాల్లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గట్టులోని జడ్పీహెచ్ఎస్ ను సందర్శించి అక్కడి పరిసరాలను పరిశీలించారు. వివిధ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గట్టు సర్పంచ్ నాగరాజు, మోవో స్వచ్ఛంద సేవా సంస్థ సీఈఓ జయ భారతి, తహసిల్దారు విజయ్ కుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటేశ్వరి, ఏపీడి శ్రీనివాస్,డిపిఎం సలోమి, శిక్షకురాలు నందిని, ఇతర అధికారులు, నేతలు, మహిళా సంఘాల సభ్యులు, కిశోర బాలికలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ జడ్పీహెచ్ఎస్‌కు రూ.5 లక్షల విలువైన 10 ల్యాప్‌టాప్‌లు విరాళం

## అంనెట్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ సంస్థ సహకారం

## - విద్యార్థుల డిజిటల్ విద్యాభివృద్ధికి తోడ్పాటు




**నారాయణఖేడ్, జూన్ 24:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన అంనెట్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ సంస్థ నారాయణఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)కు రూ.5 లక్షల విలువైన 10 ల్యాప్‌టాప్‌లను విరాళంగా అందజేసింది.హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సీఈవో కృష్ణారెడ్డి, సీనియర్ డైరెక్టర్ వల్లి సూర్యదేవర, హర్షిత్ సక్సేనా, అభిలాష్, మల్లేశ్వరి కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్యలకు ల్యాప్‌టాప్‌లను అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఖేడ్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువ చేయడంలో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్ ఆచార్య చేసిన విజ్ఞప్తి మేరకు ఈ ల్యాప్‌టాప్‌లను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ ల్యాప్‌టాప్‌లు విద్యార్థుల డిజిటల్ విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు నాగరాజు, అరుణ, మాధవి సూర్య, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి - పాలిటెక్నిక్ కళాశాలకు రూ.30 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**నారాయణఖేడ్, జూన్ 24:**

ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మరియు కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కళాశాలకు వెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను మంజూరు చేయించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత కళాశాలకు రాకపోకలు సులభతరమవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.విద్యా రంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో దశలవారీగా మౌలిక వసతులను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు.అనంతరం నాగలగిద్ద మండలంలోని కేశ్వర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ములిగే మహాదేవి సంజీవ్ తో కలిసి సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జుక్కల్ గ్రామ సర్పంచ్ మంజుల వినయ్, మున్సిపల్ కౌన్సిలర్లు రుక్మిణి గోపాల్ రెడ్డి, ముంతాజ్ సెట్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ, రమేష్ చౌహన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, పండరినాథ్ పటేల్, ఏఈ విద్యాసాగర్ రెడ్డి, మల్లప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హరీష్‌రావు పర్యటనతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

## - పేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా.



**అశ్వారావుపేట ప్రతినిది మధు,జూన్24(మీడియా టుడే):**

అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ పర్యవేక్షణలో పార్టీ సభ్యత్వ నమోదు, ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టి.హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ, పంట బీమా, రైతు భరోసా అమలులో రైతులను మోసం చేసిందన్నారు. యాసంగి రైతుబంధు, బోనస్ చెల్లింపుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు, పెద్దవాగు నష్టాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులను విడుదల చేయలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తోందని, కార్యకర్తలు కష్టపడి కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# నేడు గురువారం రాజుపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా మంగపేట మండలం (రాజుపేట) జూన్24(మీడియా టుడే)**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే ఉద్దేశంతో గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఉదయం 8:00 గంటలకు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపేందుకు మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో మంగపేట మండల పరిధిలోని అక్కినేపల్లి మల్లారం, బ్రాహ్మణపల్లి, రాజుపేట, కత్తిగూడెం, నిమ్మగూడెం, దోమెడ, రామచంద్రునిపేట, వాడేగూడెం, రమణక్కపేట, చుంచుపల్లి, వాగుడుగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజల కోసం ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్లు,ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపచేయాలి

## 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి

## తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 24**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణలో 2003 డిఎస్సి ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57/4,57/5 మెమోల ప్రకారం 1/9/2004 కంటే ముందు విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఓపిఎస్ వర్తింపజేస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ముఖ్యంగా డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెలువడింది అని ఒకే నోటిఫికేషన్ లో ఒక రాష్ట్రంలో పాత పెన్షన్ ఒక రాష్ట్రంలో కొత్త పెన్షన్ ఎలా ఉంటుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి మాకు న్యాయం చేస్తూ తక్షణం ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ తక్షణమే అమలు చేసి తమకు న్యాయం చేయాలని 2003 డిఎస్సి పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్ బుధవారం రోజు మెదక్ లో ఒక ప్రకటనలో తెలియజేశారు

# లిప్రభుత్వ ఆసుపత్రులలో సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతి పత్రం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 24**


మెదక్ జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై సిపిఎం పార్టీ క్యాంపియన్ నిర్వహించి సర్వే లో వచ్చిన సమస్యల పై కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా అధికారి యూనిస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నిర్వహించే రక్త పరీక్షలలలో ప్రధానమైన సి బీ పి అందుబాటులో లేదని,అత్యవసరంగా ప్రైవేటు ల్యాబులకు వెళ్లడం తో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.ఇతర పరీక్షలు 24 గంటలు గడిస్తే గానీ ఇవ్వడం లేదన్నారు.జిల్లా కేంద్రం లో పరీక్షలు నిర్వహించే హబ్ ఒకటే ఉందని,జిల్లాలోని అన్ని పిహెచ్సి ల నుండి వచ్చే రక్త పరీక్షలు కూడా జిల్లా కేంద్రానికే రావడం ఇబ్బంది గా ఉందని అన్నారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం,కోతులు ఆసుపత్రి లోకి రావడం తో రోగులు భయపడుతున్నారన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మల్లేశం మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సెక్షన్లలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,ఖాళీ పోస్టుల వలన ఉన్న ఉద్యోగుల మీద పని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలో సౌకర్యాలు మెరుగు పర్చాలని ,ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంసిహెచ్ హాస్పిటల్ దగ్గర గేట్ దగ్గర ఉన్న నేమ్ బోర్డు పెద్దదిగా పెట్టించాలని, వీధిలైట్లు లేక చీకటి పడ్డప్పుడు పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, పార్టీ సభ్యులు లచ్చగౌడ్,దుర్గ, యాదగిరి, వెంకట్ ,షౌకత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

## - మీడియా కు మృతురాలు వివరాలు వెల్లడించిన ఎస్సై సుప్రియ

**భైంసా జూన్ 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన దేగాం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్సై ప్రాథమిక వివరాలను వెల్లడించారు. ఎస్సై సుప్రియ తెలిపిన వివరాల ప్రకారం, దేగాం గ్రామానికి చెందిన ర్యాపని లక్ష్మి భర్త గంగారం మధ్య తరచూ జరుగుతున్న మనస్పర్థలు, గొడవల కారణంగా మృతురాలు ర్యాపని లక్ష్మి తీవ్ర మనస్తాపానికి గురై తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందారని అన్నారు.ఈ సమాచారం అందు కునీ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు.పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. మృతురాలు చెల్లె పల్లపు భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

# క్రీడలతో శారీరక, మానసిక వికాసంఆరోగ్యవంతమైన యువతతోనే దేశాభివృద్ధి

## అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ - డ్రగ్స్ బారినపడిన వారిని బాధితులుగానే చూస్తున్నాం

## పునరావాస కేంద్రాల ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకొస్తున్నాం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 24**

డ్రగ్స్ అవగాహన వన్‌డే క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానంమెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, వారిని క్రీడల వైపు ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన వన్‌డే క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం మెదక్‌లోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు.టోర్నమెంట్‌లో రాయల్ వారియర్స్ జట్టు ప్రథమ విజేతగా నిలిచి రూ.5,000 నగదు బహుమతి, ట్రోఫీని అందుకోగా, రాయల్ ఆవుసులపల్లి జట్టు ద్వితీయ విజేతగా నిలిచి రూ.2,500 నగదు బహుమతి, ట్రోఫీని అందుకుంది. విజేతలు, రన్నరప్ జట్లను అదనపు ఎస్పీ అభినందించి, టోర్నమెంట్‌లో పాల్గొన్న అన్ని జట్ల క్రీడాస్ఫూర్తిని ప్రశంసించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, యువత తమ విలువైన సమయాన్ని క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల కార్యక్రమాలకు కేటాయించాలని, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు."ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తే అదే దేశ అభివృద్ధికి గొప్ప తోడ్పాటు. ఆరోగ్యవంతమైన యువతతోనే బలమైన సమాజం, అభివృద్ధి చెందిన దేశం నిర్మితమవుతుంది. అందుకే ప్రతి యువకుడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.డ్రగ్స్‌కు అలవాటు పడిన యువతను నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణిస్తూ, వారికి కౌన్సెలింగ్ అందించి డీ-అడిక్షన్, పునరావాస (రెహాబిలిటేషన్) కేంద్రాలకు తరలించడం ద్వారా తిరిగి సాధారణ జనజీవన స్రవంతిలో కలిసేలా జిల్లా పోలీస్ శాఖ చర్యలు చేపడుతోందని తెలిపారు. వ్యసనాల నుంచి బయటపడాలనే సంకల్పం ఉన్న వారికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని, కుటుంబ సభ్యులు కూడా అలాంటి వారిని నిర్లక్ష్యం చేయకుండా చికిత్స, పునరావాసం పొందేలా అండగా నిలవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, డ్రగ్స్ విక్రయం, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.అనంతరం యువతతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, పోలీసు అధికారులు, టోర్నమెంట్ నిర్వాహకులు, యువత, క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు ఉపాధ్యాయుల అండ - రూ.5,000 ఆర్థిక సాయం

మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 24)



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం మచ్చర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులు నిహారిక, ప్రహర్షలకు దుఃఖదాయక ఘటన చోటుచేసుకుంది. వారి తండ్రి బంగారు సురేందర్ వడదెబ్బ కారణంగా మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి తోడుగా ఉండటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఈసంపల్లి ప్రభాకర్, ఉపాధ్యాయులు మేడ జగ్గయ్య, మండల వెంకటేశ్వర్లు, సమ్మెట రఘు తదితరులు పాల్గొన్నారు.

## కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు..

మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 24



మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్, జుబేర్ మహమ్మద్ సోహెల్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకుడు ఇందాద్ సాయి తదితరులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచనలు, సలహాల మేరకు మెదక్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్న ఆయన, నాయకులు, కౌన్సిలర్లకు ఎలాంటి అవసరం వచ్చినా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.పార్టీ శ్రేణుల సంక్షేమం, సంస్థాగత బలోపేతం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు.పార్టీ శ్రేణులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కౌన్సిలర్లకు సూచించారు.అనంతరం కౌన్సిలర్లు, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 24 :



ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమం మరియు ఎస్ఆర్ఐ రైట్టింగ్ కాంటాక్ట్ నిర్వహించడం జరిగింది. అనంతరం సాయి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ లో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల కార్యక్రమాలపై సి సి కెమెరాల అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు చెప్పిన మాట విని వారి ఆశయాలను పూర్తిచేసి ఉన్నత స్థాయిలో ఎదిగి మంచి పేరు సంపాదించాలని విద్యార్థులకు తెలియజేశారు.

## వనపర్తి జిల్లా లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తాత్కాలిక పద్ధతి న ఉపాధ్యాయ/ అధ్యాపక ఖాళీలను భర్తీ చేయుచున్నట్లు జోనల్ అధికారి శ్రీమతి విద్యులత తెలిపారు.

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 24



అర్హత కలిగి ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ: 27-06-2026 న మహిళ డిగ్రీ కాలేజ్, వనపర్తి నాగవరం లో గల సాంఘిక సంక్షేమ కళాశాలలో అర్హత సర్టిఫికెట్స్ (ఒరిజినల్ మరియు జిరాక్స్ )తో డెమోకు హాజరు కావలెనని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు. బాలికల పాఠశాల/ కళాశాలలో బోధించుటకు మహిళా అభ్యర్థులు అర్హులు , బాలుర పాఠశాలలు/ కళాశాలలో 9 ఖాళీలు కలవు: 1. జేఎల్ కెమిస్ట్రీ-1, 2. టిజిటి హిందీ-2, 3.టిజిటి మ్యాచ్-1, 4.పిజిటి బయోసైన్స్-1, 5.టీజీటీ బయోసైన్స్-1, 6.పి జి టి ఫిజికల్ సైన్స్-1, 7.టీజీటీ ఫిజికల్ సైన్స్-1, 8.సోషల్ స్టడీస్-1.బాలికల పాఠశాలలు/కళాశాలలో ఖాళీల వివరాలు: 1. పిజిటి ఇంగ్లీష్-1. డిగ్రీ కళాశాలలో ఖాళీల వివరాలు 8 ఖాళీలు కలవు: 1.ఇంగ్లీష్ -2, 2.జువాలజీ-1, 3.కెమిస్ట్రీ-1, 4. మైక్రో బయాలజీ-1, 5.కంప్యూటర్ సైన్స్-2, 6.కామర్స్-1.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### పోలీస్ కమిషనరేట్ లో అవగాహన సదస్సు




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 24 :
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్షెడ్ జిల్లా పరిషద్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు.?ముఖ్యమైన అంశాలు:?అన్ని ప్రాంతాల్లో అవగాహన..కరీంనగర్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.?యువతపై ప్రత్యేక దృష్టి: భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డి-అడిక్షన్ సెంటర్‌లో బాధితులకు క్యారం, చెస్ బోర్డులు పంపిణీ

మత్తు వ్యసనానికి దూరంగా ఉండి కొత్త జీవితాన్ని ప్రారంభించాలి.

నర్సాపూర్ డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 24
మత్తు పదార్థాల వ్యసనం నుంచి బయటపడేందుకు చికిత్స పొందుతున్న వారికి ప్రోత్సాహం అందించేందుకు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ నర్సాపూర్‌లోని డి-అడిక్షన్ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాధితులతో ఎస్పీ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స పురోగతి గురించి తెలుసుకున్నారు. మత్తు వ్యసనాన్ని పూర్తిగా విడిచిపెట్టి కుటుంబ సభ్యుల అండతో సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మానసిక దృఢత్వం, సంకల్పంతో వ్యసనం నుంచి పూర్తిగా బయటపడవచ్చని, వైద్యులు, కౌన్సిలర్ల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎస్పీ క్యారం బోర్డులు, చెస్ బోర్డులను పంపిణీ చేశారు. అలాగే వారికి స్నాక్స్ అందజేసి ఆప్యాయంగా పలకరించారు. క్రీడలు, మేధోపరమైన ఆటలు మానసిక ప్రశాంతతను కలిగించి వ్యసనాల నుంచి దూరంగా ఉండేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ (డ్రగ్స్), ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. పరిసరాల్లో ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వ్యసనానికి బానిసైన వారికి చికిత్స, కౌన్సిలింగ్ ద్వారా కొత్త జీవితాన్ని అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని, అదే సమయంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.(డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, నర్సాపూర్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, డి-అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా తేదీ : 23-06-2026
అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఈ కార్యక్రమం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 25 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహించనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరణించిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డబుల్ ఓట్లు, అర్హత లేని నమోదులను తొలగించడం ద్వారా స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించడం ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 2,75,570 మంది ఓటర్లు, 316 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జూన్ 25వ తేదీ నుంచి ప్రతి ఓటరికి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసే విధంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) చర్యలు చేపడతారని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 82 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తి అయినట్లు వెల్లడించారు.ఓటర్లు తమ వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో జాగ్రత్తగా నమోదు చేసి, సంబంధిత గుర్తింపు కార్డులతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల తరఫున నియమించబడిన బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) కూడా ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ అనంతరం జులై 31వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించి తుది ఓటరు జాబితా అక్టోబర్ 1న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు ఒక పోలింగ్ కేంద్ర పరిధిలో మాత్రమే నమోదు కావాలని, ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో లేదా పోలింగ్ కేంద్రాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇచ్చిన చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహణ కోసం 316 మంది బీఎల్ఓలకు ఇప్పటికే శిక్షణ అందించామని, అవసరమైన గుర్తింపు కార్డులు, సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాల ప్రక్షాళనకు సంబంధించిన ఈ ప్రక్రియను ప్రజలందరి విజయవంతం చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకొని సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి ద్వారా జారి

# కమిషనర్‌ను సరెండర్ చేయాలి

### దిశ సమావేశంలో ఎంపీ రఘునందన్‌రావు ఆగ్రహం




సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో.జూన్ 24.
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన దిశ కమిటీ సమావేశంలో జిన్నారం మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలిపై ఎంపీ రఘునందన్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "ఇలాంటి అధికారులను వెంటనే సరెండర్ చేయాలని అదనపు కలెక్టర్‌కు సూచించాను" అని పేర్కొన్నారు."ఎమ్మెల్యేలకు మాత్రమే అనుకూలంగా పనిచేస్తారా..? ఒక ఎంపీ ఫోన్ చేస్తే స్పందించరా..? ప్రోటోకాల్ పాటించడం అధికారుల బాధ్యత కాదా..?" అంటూ కమిషనర్‌ను నిలదీశారు. ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు.దిశ కమిటీ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ అధికారుల పనితీరుపైనా ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. పటాన్‌చెరులో పాఠశాల కూల్చివేత వ్యవహారంలో సమాచారం ఇవ్వలేదంటూ ఈఈ, డీఈలను ప్రశ్నించారు.సమావేశంలో ఎంపీ చేసిన వ్యాఖ్యలు జిల్లా రాజకీయ, అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి

## ఓటరు జాబితా రూపకల్పనలో అర్హులైన ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలి

### స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### -2026 పై ప్రజల్లో పూర్తి అవగాహన కలిగించాలి డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఒక వజ్రాయుధంలాంటిదని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు ఓటరు జాబితాను మరింత సమగ్రంగా , పారదర్శకమైనదిగా రూపొందించుటకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో అర్హులైన ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఉ జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్-2026పై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు గాను జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 2కె రన్‌ను మెదక్ జిల్లా కేంద్రంలోని. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి రాందాస్ చౌరస్తా వరకు వరకు ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటరు జాబితా ఖచ్చితత్వంపై ఆధారపడి ఉంటుందని, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నమోదుచేసుకోవాలన్నారు, అలాగే ఇప్పటికే నమోదు చేసుకున్న పౌరులు https://voters.eci.gov.in లో తమ పేర్లు ను తనిఖీ చేసుకోవచ్చునని, అవసరమైతే సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకోనుటకు సహాయం కోసం బూత్ లెవెల్ అధికారులను సంప్రదించవచ్చని అన్నారు.పారదర్శకమైన, సమగ్రమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించేందుకు (సర్) కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ ప్రక్రియలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.మృతిచెందిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం ద్వారా మరింత ఖచ్చితమైన ఓటరు జాబితా ను రూపకల్పన చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ముఖ్యలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ఎన్నికల సంఘం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు. ఓటర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాలు, క్లెయిమ్స్‌కు సంబంధించిన వివరాలను సంబంధించి బూత్ లెవెల్ అధికారులను సంప్రదించవచ్చి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులకు ఓటు హక్కు కల్పించడం ఎంత ముఖ్యమో అనర్హులను ఓటరు జాబితా నుండి తొలగించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సత్ప్రవర్తనతో మెలిగి ప్రజాస్వామ్యంలో ఉత్తమ పౌరులుగా ఆదర్శంగా నిలవాలన్నారు.జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. సర్ లో ప్రజలందరి భాగస్వామ్యం అవసరం అన్నారు. సర్ కార్యక్రమం వల్ల నకిలీ ఓట్లు తొలిగిపోతాయన్నారు. యువత మత్తు పదార్థాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. యువత ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ.. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు సర్ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాల నుండి యువతీ యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకొని, మరణించిన వారిని, రెండుసార్లు ఓటరుగా నమోదైన వారిని తొలగించి ప్రక్షాళన ఆమె తెలియజేశారు. అనంతరం జిల్లాను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సెల్ఫీ పాయింట్ లో కలెక్టర్ అదనపు ఎస్పీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎలక్షన్ సూపరింటెండెంట్ గఫార్, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను అప్పగించిన ఎస్.హెచ్.ఓ

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా జూన్ 24 : ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి సెల్ ఫోన్ లను సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు 10 సెల్ ఫోన్ లను అప్పగించడం జరిగింది. ఇందులో భాగంగా 3 సెల్ ఫోన్ లు సంవత్సరాల క్రితం పోయిన, ఏడు సెల్ ఫోన్ లను ఐదు నెలల్లోపు సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు అప్పగించారు. సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వంశి,సాయినాథ్,నందకిషోర్,బండ్ల విశాల్,తలారి నితిన్,పూర్ కీర్తన్ శ్రావణి,దాసరి ప్రశాంత్,గోల్లపల్లి సుధారాణి,అనంతరావు లను అప్పగించడం జరిగింది.

# ఉచిత దంత వైద్య శిబిరం

## విద్యార్థులకు దంత పరీక్షలు, మందుల పంపిణీ

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ :



మీడియా టుడే,జూన్ 24 : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ జగన్ మోహన్ రావు సహకారంతో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి నోటి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. దంత వైద్యులు డాక్టర్ స్నేహ,డాక్టర్ ఆకాంక్ష,డాక్టర్ ప్రియాంక విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సహకరిస్తున్న శ్రీరామ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీరామ హాస్పిటల్లో ప్రతిరోజూ దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. దంత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నిపుణుల సేవలు పొందవచ్చన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో దంత వైద్యులు ప్రతిరోజూ అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, ప్రదీప్ రెడ్డి,డెంటల్ అసిస్టెంట్ లత,విద్యార్థులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయి

## వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సెగ్యం వెంకటేష్



మందమర్రి రూరల్, జూన్ 24, ( మీడియా టుడే). అర్హులందరికీ ప్రజా ప్రభుత్వంలో ఇంద్రమ్మ ఇల్లు మంజూరు అవుతాయని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ అన్నారు. బుధవారం గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేష్, నాయకులు వార్డు సభ్యులు ప్రశాంత్, మాస్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు పెళ్లికి సర్పంచ్ పెళ్లి కానుక అందజేత



మందమర్రి రూరల్, జూన్ 24, ( మీడియా టుడే ). మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీకి చెందిన చెవుల భానక్క కూతురి పెళ్లికి బుధవారం సర్పంచ్ సెగ్యం వెంకటేష్ హాజరై,నూతన వధువరులను ఆశీర్వదించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆడపడుచు వివాహానికి రూ.5016 నగదును ఆయన అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ ప్యాడ్స్ పంపిణీ చేసిన డాక్టర్ కురుమేటి నవీన్



మీడియా టుడే వలిగొండ జూన్ : 24 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎం తుర్కపల్లి గ్రామంలో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో కురిమేటి నరసమ్మ వర్ధంతి సందర్భంగా 40 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కురుమేటి నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సహాయం చేసే గుణం చిన్నప్పటినుంచి అలవాటు చేసుకుని భవిష్యత్తులో పేదరికం లేని దేశంగా తీర్చిదిద్దే అవకాశం యువతకి ఉంది కాబట్టి ఆ విధంగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న నవీన్ మిట్టల్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి: కీసర జూన్ 24 తెలంగాణ ఎనర్జీ డిపార్ట్మెంట్ స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్ బుధవారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి పుష్పార్చన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామంలో ఘనంగా మహిళా సభ నిర్వహించిన గ్రామపంచాయతీ పాలకవర్గం



తొర్రూర్,జూన్ 24 (మీడియా టుడే) మండలంలోని మడిపెల్లి గ్రామంలో బుధవారం ఉదయం మహిళా సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సభకు గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం సభ అధ్యక్షత వహించగా.. తొర్రూరు మండలం ఎంపీడీవో వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళలకు, మహిళా సంఘాలకు అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల యొక్క ప్రాముఖ్యత,మహిళలు గ్రామ అభివృద్ధిలో ఏ విధంగా తోడ్పడాలి మహిళా సంఘాలు ఏ విధంగా బలోపేతంగా కావాలో దిశ నిర్దేశం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ నల్లూరి రామలింగం మాట్లాడుతూ మన ప్రభుత్వం మహిళలకు మహిళ సంఘాలకు ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తుందని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందుబాటులోకి తేవడం, ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని వారికోసం అన్ని విధాలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్,,పంచాయతీ సెక్రటరీ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు,మహిళా వార్డు మెంబర్లు మరియు వార్డ్ మెంబర్లు తొర్రూర్ మండల మెడికల్ ఆఫీసర్, వెలుగు సిసి వివోఏలు ,అంగన్వాడీలు టీచర్స్,మరియు ఆయాలు, ఆశా వర్కర్లు, మహిళా గ్రూపు సంఘ సభ్యులు,గ్రామములోని సోదరి సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటి కష్టాలు కనపడలేదు

**-కేసీఆర్ నాయకత్వంలో కేంద్రం మెడలు వంచి రాష్టానికి ఎరువులు తెచ్చాం.**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాభై వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్దే**

**-జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అవినీతి తప్ప జరిగిన అభివృద్ధి శూన్యం.**

**-దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలకు పెద్దపీట వేసిన నాయకుడు కేసీఆర్.**

**-సత్తుపల్లిలో జరిగిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశంలో - మాజీ ఎంపీ నామ**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటి కష్టాలు కనపడలేదని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం సత్తుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జరిగిన పార్టీ నియోజకవర్గ స్థాయి ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదు అవగాహన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ పార్టీకి ఇద్దరే పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికీ కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేవలం ఒకటే సీటు గెలిచినా, రాష్ట్ర ప్రజలు అంతా బాగుండాలని, అందులో ఖమ్మం జిల్లా కూడా తనకు సమానమేనని భావించి సుమారు యాభై వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టించారని గుర్తు చేశారు. మాయమాటలు, మోసపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో మన జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నారని, వారు అవినీతి మాయలో పడి కేవలం మాటలు చెప్పడం, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం తప్ప జిల్లా ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తామే చేశామని చెబుతూ ముగ్గురు మంత్రులు తిరుగుతున్నారని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి అంతా తానే చేసినట్లు, 40 ఏళ్లుగా ఒక్కడే అన్ని చేశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనకు కేసీఆర్ రాజకీయ పునర్జన్మనిచ్చారని, అలాంటి కేసీఆర్‌ను మోసం చేసి అధికారం కోసం పార్టీలు మారారని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి రైతులకు ఎరువుల సమస్యను పరిష్కరించలేకపోతున్నారని, యాప్‌ల పేరుతో రైతుల ఇబ్బందులు పెంచుతున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలోనే సీతారామ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని అన్నారు. అలాంటి ప్రాజెక్టు వద్ద ఒక మోటారు పెట్టి ప్రారంభించినట్లు హడావుడి చేసి తలపై నీళ్లు జల్లుకున్నారని, నేటికీ ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేకపోయారని ఆరోపించారు. ముగ్గురు మంత్రుల పాలనలో ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి బదులుగా అవినీతి ఎక్కువైందన్నారు. పేదల ఇండ్లు కూల్చివేసి వారిని ఇబ్బందులకు గురిచేయడం తప్ప మరేమీ చేయలేదన్నారు. కేసీఆర్ పాలనలో ఎరువుల కొరత రాకుండా ముందు చూపుతో రాష్ట్ర రైతాంగానికి అవసరమైన ఎరువుల కోసం ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ వెళ్లి ధర్నా చేశారని, ఎంపీలుగా తాము పార్లమెంట్‌ను స్తంభింపజేసి కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ఎరువులు తీసుకొచ్చి నిల్వలు ఉంచిన విషయాన్ని గుర్తు చేశారు. పంట కొనుగోలు విషయంలో కూడా కేంద్రంపై అదే విధంగా పోరాడామని తెలిపారు. నేడు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా పార్లమెంట్‌లో మాట్లాడలేకపోతున్నారని, రాష్ట్రానికి రావాల్సిన వాటిని సాధించలేకపోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించే వారు లేరని, ప్రస్తుతం పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు స్పష్టంగా కనపడుతోందన్నారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ పాలనేనని, పార్టీ శ్రేణులు ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయిలో చురుగ్గా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఏనుగుల రాకేష్ రెడ్డి, ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, దిండిగల రాజేందర్, ఉమ్మడి జిల్లా ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షాకాలంగ్రామాల్లో సీజన్ వ్యాధులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్.రామ్ చందర్ మాదిగ




భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే జూన్ 24 టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో వర్షాకాల సీజన్లు అనేక మంది నిరుపేద ప్రజలకు విష జ్వరాలు వస్తున్నాయి తక్షణమే మండల వైద్య అధికారులు స్పందించి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం అన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయాలని మండల కేంద్రంలోని వైద్య సెంటర్లో వైద్యాధికారులు అందుబాటులో ఉండటం లేదని వెలిశాల ఆసుపత్రికి పోయిన డాక్టర్ సక్రమంగా రావడం లేదని ప్రజలు మాతో తెలియజేస్తున్నారు తక్షణమే అందుబాటులో ఉండి అన్ని గ్రామాల్లో విజిట్ ప్రారంభించి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు

# విద్యార్థులకు స్టేషనరీ వస్తువుల వితరణ




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 24 : బాల్కొండ లోని మహతి ఆశ్రమంలోని నిరాశ్రయ విద్యార్థులకు పట్వారీ గోపి కృష్ణ, తులసి ఏర్పాటు చేసిన స్టేషనరీ వస్తువులు తినుబండారాలు వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువు చదివి సేవ చేయడం అలవరచు కోవాలని అన్నారు. పట్వారీ తులసి సేవలు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు నిర్మల, నరేష్, స్వరూప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే ధ్యేయం.. వేధింపుల రహిత సమాజమే లక్ష్యం: మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ. ఉషారాణి



మందమర్రి రూరల్, జూన్ 24, మీడియా టుడే. మహిళల రక్షణే ధ్యేయమని షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి అన్నారు. మందమర్రి మండలం మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ.ఐ.పి.యస్.(డి.ఐ.జి) ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్. ఐ.పి. యస్. పర్యవేక్షణ లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ.ఉషారాణి గారి ఆధ్వర్యంలో తెలంగాణ లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (రాజుూా) మందమర్రి మండల సమాఖ్య ఉద్యోగులకి మహిళా శక్తి భవనం నందు ఈరోజు బుధవారం మహిళల భద్రతకు సంబంధించి షి టీమ్ సిబ్బంది షి టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ, మహిళలకు అమలు చేస్తున్న భద్రత సంబందిత చర్యలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, ౨-ఘుటవ యాప్ మరియు షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లయితే ఎప్పుడూ అందుబాటులో ఉండే రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700, మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385 లేదా డయల్ 100 నంబర్ కి ఫోన్ చేయాలి అని మరియు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 అని తెలిపారు,ఈ నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.అలాగే సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు సతీష్ , జ్యోతి మరియు మందమర్రి ఏపిఎమ్ చంద్రశేఖర్ ,అన్ని గ్రామ సంఘాల సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా స్వచ్ఛత, ఖచ్చితత్వ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్ట విరుద్ధం**

**తప్పుడు సమాచారం, ద్వంద్వ నమోదులపై కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



ములుగు కలెక్టరేట్ జూన్ 24(మీడియా టుడే) ఓటరు జాబితా స్వచ్ఛత మరియు ఖచ్చితత్వాన్ని పరిరక్షించేందుకు ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్లు 17, 18 మరియు 31 నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఓటరు నమోదు నిషేధమని, సెక్షన్ 17 ప్రకారం, ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటరుగా నమోదు కావడానికి అర్హుడు కాదని తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలలో పేరు నమోదు అయినట్లు గుర్తించినట్లయితే, సంబంధిత నమోదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి స్పష్టం చేశారు. ఒకే నియోజకవర్గంలో ద్వంద్వ నమోదులు అనుమతించబడవని,సెక్షన్ 18 ప్రకారం, ఒక వ్యక్తి ఒకే నియోజకవర్గంలో ఒకటి కంటే ఎక్కువసార్లు ఓటరుగా నమోదు కావడం నిషేధించబడిందని పేర్కొన్నారు. ద్వంద్వ నమోదులను గుర్తించి తొలగించడం ద్వారా ఓటరు జాబితా పారదర్శకత కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుడు సమాచారం, నకిలీ పత్రాల సమర్పణ శిక్షార్హమైన నేరమని,సెక్షన్ 31 ప్రకారం, ఓటరు నమోదు కోసం తప్పుడు సమాచారం ఇవ్వడం, నకిలీ పత్రాలు సమర్పించడం,ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రకటనలు చేయడం శిక్షార్హమైన నేరమని తెలిపారు. ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో ప్రజలు సహకరించాలని ,ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి, సరైన సమాచారం మాత్రమే అందించాలని, ఒకటి కంటే ఎక్కువ నమోదులు ఉన్నట్లయితే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. స్వచ్ఛమైన, పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో ప్రతి పౌరుడు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆ ప్రకటనలో కోరారు.

# చీర్యాల వార్డ్ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ జూన్24 కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల వార్డ్ కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అన్ని విధాల కృషి చేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, కోల కృష్ణ యాదవ్, వేణు, ప్రభాకర్, నర్సింగరావు, సహదేవ్, కొండల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భోకర్‌లో బాలుడు అచూకీ లభ్యం

**- ప్రజలు వాట్సబ్ స్టేటస్ పెట్టడంతో బాలుడు ఆచూకీ దొరికింది కుటుంబ సభ్యులు.**

**కుబీర్ జూన్ 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



హంపోలీ ( బి) గ్రామానికి చెందిన జాదవ్ అవినాష్ ఇంటి నుంచి వెళ్లిపోయి దాదాపు 4 రోజులు అవుతుంది, కుటుంబ సభ్యులు కలసి ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియా కూడా మాట్లాడి కనబడుట లేదు అని పామ్ ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు. ఆర్టీసీ బస్సులకు పామ్లెట్ పెట్టీ కూడా ప్రచారం చేశామని కుటుంబ సభ్యులు అన్నారు.ప్రజలు పామ్లెట్ వాట్సబ్ స్టేటస్ పెట్టడంతో బుధవారం మహారాష్ట్ర లోని భోకర్ పట్టణానికి చెందిన హోటల్ యాజమాన్యం వాట్సబ్ స్టేటస్ చూసి తన హోటల్ లో కనిపించడంతో వెంటనే వారు భోకర్ పోలీస్ వాళ్లకు చెప్పడంతో పామ్లెట్ లో ఉన్న కుబీర్ పోలీస్ స్టేషన్ ఎస్సై సెల్ నంబర్ కు కాల్ చేసి బాలుడు బోకర్ లో కనిపించడు అని చెప్పడంతో కుబీర్ ఎస్సై వెంటనే కుటుంబ సభ్యులకు కాల్ చేసి బాలుడు ఆచూకీ తెలిసిందని భోకర్ లో ఉన్నాడు అని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెంటనే భోకర్ వెళ్లారు. హోటల్ యాజమానీ భోకర్ పోలీస్ వారు కలసి బాలుడిని కుటుంబం సభ్యులకు అప్పగించారు.బాలుడు క్షేమంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే**

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే**

**కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**



**ఉప్పల్, జూన్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం గ్రామ వాస్తవ్యులు, కిరాణా షాపు నిర్వాహకులు శ్రీనివాస్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున గౌడ్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనగా బాధ్యతలు చేపట్టిన వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి జూన్ 24**



నూతనగా బాధ్యతలు చేపట్టిన వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ కుమార్,సహాయక రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ లను వనపర్తి జిల్లా లారీ అసోసియేషన్ సభ్యులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిన్న భీమయ్య, ఉపాధ్యక్షులు అక్బర్, శ్రీరాములు వెంకటయ్య సలీం మల్లారెడ్డి తదితరులు

# బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం: కేటీఆర్


**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 24:**



మియాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ “ఎస్ఐఆర్”పై పార్టీ శ్రేణుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ తో కలిసి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , శేరిలింగంపల్లి నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బూత్ స్థాయి సమన్వయం తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు హక్కులను పరిరక్షించేందుకు, ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎం ఆర్‌పి ఎస్‌టిఎస్ ఖమ్మం శాఖలో సీనియర్ నాయకులు చేరిక

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




ఖమ్మం జిల్లాలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ సీనియర్ నాయకులు గంధం జగజీవన్ రావ్ మాదిగ కంభం పాటి రాజరత్నం మాదిగ తదితరులు సంఘంలో చేరటం జరిగింది. మేము కూడా గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీస్ లో ముందుండి ఎన్నో సేవలు చేశాం ఇప్పుడు కూడా సేవ చేయటానికి ముందుంటామని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారికి అలాగే జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు కి ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేస్తున్నాం.

# క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తా చాటుతోంది

**జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ములుగు క్రీడాకారులు**

**క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది**

**క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**




**ములుగు జిల్లా జూన్24( మీడియా టుడే)**
క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తాను చాటుతుందని,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ములుగు క్రీడాకారులు రాణిస్తున్నారని,క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజా ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని,క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.బుధవారం ములుగు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, భారత ఒలింపిక్ సంఘం, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా మారుమూల ప్రాంతం అయినప్పటికీ క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందుతోందన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి దేశ విదేశాల్లో ములుగు ఖ్యాతిని చాటుతున్నారని తెలిపారు.పేదరికం, వెనుకబడిన పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లాలోని పిల్లల్లో ఉన్న ప్రతిభ అపారమని,వాలీబాల్, ఆర్చరీ వంటి క్రీడల్లో ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించిన చరిత్ర ఉందన్నారు. క్రికెట్ సహా ఇతర క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.జిల్లాలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అథ్లెటిక్స్ స్టేడియం ఏర్పాటు కోసం వచ్చిన ప్రతిపాదన మేరకు రూ.4 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయించామని, భవిష్యత్తులో అవసరమైన అదనపు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు క్రీడలపై పూర్తి ఏకాగ్రతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న క్రీడలో విజయం సాధించి ములుగు జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని,తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షిస్తూ మంత్రి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈవో సిద్దార్థ రెడ్డి, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పగడాల వెంకటేశ్వర రెడ్డి, పీడీలు, పి ఈ టి లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన “ఎక్సైజ్” తిమింగలం

**ఆదాయానికి మించిన ఆస్తులు**

**నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కోమ్మూరి మల్లారెడ్డి**

**నిజామాబాదు జూన్24 (సంగీత మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కోమ్మూరి మల్లారెడ్డి నివాసంలో ఈ రోజు ఏసీబీ సోదాలు చేపట్టింది.ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారని ఎసిబికి అందిన ఫిర్యాదుల మేరకు ఏకకాలంలో నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లోని ఈ ఎస్ కార్యాలయంలో, శ్రీనగర్ లోని నివాసం అద్దె ఇంట్లో తనిఖీలు చేపట్టారు.మచాబోలారం మరియు నిజామాబాద్‌తో సహా హైదరాబాద్‌వ్యాప్తంగా 11 బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి.తమపై నమోదైన అక్రమ ఆస్తుల (ణూా) కేసుకు సంబంధించి, నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి , సూపరింటెండెంట్ అయిన కె. మల్లారెడ్డికి సంబంధించిన పలు ప్రాంతాల్లో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ూాజదీ) ఏకకాలంలో సోదాలు చేపట్టింది.అధికారుల సమాచారం ప్రకారం, ఆ ఎక్సైజ్ అధికారికి సంబంధించిన ఆస్తులపై---అందులో మచా బొలారంలోని ఆయన నివాసంతో పాటు ఆయన కుటుంబ సభ్యులు , సన్నిహితుల ఇళ్లు కూడా ఉన్నాయి---11 ఏసీబీ (ూాజదీ) బృందాలు దాడులు నిర్వహించాయి. మల్లారెడ్డి స్వస్థలం వరంగల్ జిల్లా జనగామ పాటు హైదరబాద్ లోని నివాసంలో తనిఖీలు చెసినట్లు తెలిసింది... అయితే ఇప్పటి వరకు అధికారులు ఎంతమేరకు నగదు, ఆస్తుల గుర్తించింది వివరాలు వెల్లడించ లేదు .గత కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లాలో మల్లారెడ్డి ఈఎస్ గా పనిచేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా నిషేదిత మత్తు పదార్థాల కల్లు తయారి ప్యాక్టరీ లకు ప్రసిద్ధి. ప్రతి నెల మత్తు కల్లు తయారీ మాఫీయా నుంచి లక్షల్లో మామూళ్లకు తోడు, మద్యం సిండికేట్ మాఫీయా నుంచి భారీగా నజరానాలు అందుతాయని ప్రచారం జరుగుతుంది. నిజామాబాద్ జిల్లాలో ఆదాయానికి మించిన కేసులో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసంలో జరుగుతున్న సోదాలు ఎంతమేరకు ఆస్తులు బయటపడతాయో వేచి చూడాల్సిందే... నిజామాబాద్ ఎక్సైజ్ ఈ స్ మల్లారెడ్డి సోధరుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే.. అధికార పార్టీ నాయకుడు అని తెలిసింది.



ఇటివల నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య విధి నిర్వహణలో చనిపోవడంతో అధికారుల నిర్లక్ష్యం పై ఎక్సైజ్ సిబ్బంది నిరసనకు దిగిన విషయం తెలిసిందే. దాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం, కమిషనర్ నిజామాబాద్ జిల్లాలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్లను ముకుమ్మడిగా బాసర జోన్ లోని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో కొందరు కానిస్టేబుళ్లు నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ అధికారుల మాముళ్లు, లంచాల చిట్టాను ఎక్సైజ్ కమిషనర్ తో పాటు ఎసిబి అధికారులకు రాతపూర్వకంగా ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పక్కా సమాచారంతో ఈఎస్ నివాసంలో సోదాలు జరిగే అవకాశం ఉంది

# ‘ యాంటీ డ్రగ్ సోల్జర్ ‘ సెల్ఫీ పాయింట్ ప్రారంభం

**డ్రగ్స్ రహిత నిజామాబాదు మన అందరి ధ్యేయం : పోలీస్ కమిషనర్ వెల్లడి**

**జూన్ 22 నుంచి 26 వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుంది**

**సే నో టు డ్రగ్స్ , సే ఎస్ టు లైఫ్ అని పిలుపునిచ్చారు**




**నిజామాబాదు జూన్24 (మీడియా టుడే ప్రతినిధి):**
మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే సామాజిక శాపమని , వాటి నిర్మూలనలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, పిలుపునిచ్చారు.బోధన్ లోని మాడల్ హై స్కూల్ లో బుధవారం నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన జూన్ 22 నుండి జూన్ 26 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా , జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్యాల నిర్మూలన సంబంధించి నేడు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలు , సమాజం , దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం దాదాపు 400 కోట్లు ఖర్చు చేస్తున్నది అని అన్నారు.యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , ప్రజాప్రతినిధులు , స్వచ్ఛంద సంస్థలు , ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా , విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. లేదా డయల్ ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సంప్రదించగలరు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నిజామాబాదు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. “ సే నో టూ డ్రగ్స్ , సే ఎస్ టూ లైఫ్ “ అని పిలుపునిచ్చారు. యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తం అవసరం అని , వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. జిల్లాలో 60% ప్రమాదాలు ఇంటర్నల్ రోడ్ల లో , 40% ప్రమాదాలు జాతీయ రహదారిలో అవుతున్నాయి అన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని , డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు. జూన్ 22 నుంచి 26 వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పాఠశాలలు , కళాశాలలు , గ్రామాలు , పట్టణాల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ‘యాంటీ డ్రగ్ సోల్జర్’ సెల్ఫీ పాయింట్ను ప్రారంభించి , యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్రగ్స్ కు సంబంధించిన డ్రాయింగ్ , వ్యాసరచన పోటీలో గెలుపొందిన సాత్విక , శ్రీనిధి , శ్రీ జల్ , పాటిల్ శృతి , అక్షర , కోయల్ శ్రీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎ సి పి శ్రీనివాస్ , బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ , బోధన్ రూరల్ సిఐ విజయబాబు , బోధన్ రూరల్ ఎస్సై రాజశేఖర్ , విద్యా వికాస్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ శ్రీ శ్రీనివాస్ , ట్రాస్మా చైర్మన్ శ్రీ హరికృష్ణ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు**

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 24:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ వార్డు కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాలకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసీ ఛైర్మెన్, శాసనసభ్యులు అరెకపూడి గాంధీ , యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ , కార్పొరేటర్ హమీద్ పటేల్ , కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ద్వాక్రా మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం మరియు ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ,ఇందిరమ్మ చీరల పథకం ద్వారా పేద మహిళలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యమని అన్నారు.మహిళలే సమాజానికి వెన్నెముక అని, ప్రతి మహిళకు గౌరవం, రక్షణ, అభివృద్ధి కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు కే రాంచందర్, సీఎంసీ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, కమ్యూనిటీ ఆర్గానిజర్ శ్రీకాంత్,




రమా, పద్మ, వెంకట్ రావు, గఫుర్, వార్డు మెంబెర్స్ శ్రీకళా, కవిత, పర్వీన్ బేగం మరియు ద్వాక్రా మహిళా సంఘ అధ్యక్షురాళ్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకల్లో ఆధ్యాత్మిక సంబరం

## పెద్దపుల్ల వేషాల సందడి

**- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగకు దీవెనలు**



**జగిత్యాల మీడియా టుడే జూన్ 24**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో మొహరం (పీర్ల పండుగ) వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పెద్దపుల్ల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను అలరించాయి. మొహరం ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగను పెద్దపుల్ల వేషధారులు రోడ్డుపై ఆపి ఆశీర్వాదాలు, దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ, మొహరం పండుగ సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరిపై పీర్ల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి నెలకొనాలని కోరరు.

# మణుగూరు పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి CSR నిధులు.

**- రూ.1.45 లక్షల చెక్కును కలెక్టర్ అంకిత్‌కు అందజేసిన బీటీపీఎస్ సిఈ బిచ్చన్న.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 24 మీడియాటుడే)**



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 24: మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల కింద రూ. 1.45 లక్షల చెక్కును బుధవారం బీటీపీఎస్ అధికారులు జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేశారు. ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిఎస్ఆర్ నిధులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమాజాభివృద్ధిలో భాగస్వాములుగా మరిన్ని సంస్థలు విద్యారంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం కీలకమని అన్నారు. బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న మాట్లాడుతూ, మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన అభివృద్ధి పనుల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు సంస్థ ఎల్లప్పుడూ సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఎమర్జెన్సీ సమావేశం

**ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ అలర్ట్**

**బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లకు దిశానిర్దేశం చేసిన జగ్గారెడ్డి**

**"రాహుల్ ప్రధాని అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్‌లో ఉంటుంది"**




**సంగారెడ్డి జిల్లా, ( మీడియా టుడే ప్రతినిధి)జూన్ 24.**

ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా తీసుకుంది. సంగారెడ్డిలో బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించి బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని 282 మంది బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లు పూర్తిస్థాయిలో పని చేయాలని సూచించారు. సమావేశంలో జగ్గారెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు చేశారు. "ప్రధాని మోదీ ఏం చెబితే ఎన్నికల కమిషన్ అదే చేస్తోంది. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్‌లో ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలకు అనుకూల ఓట్ల తొలగింపుతో బీజేపీకి లాభం చేకూరిందని ఆరోపించారు. దేశంలో 543 మంది ఎంపీలలో 300 మందిని కాంగ్రెస్ గెలిపిస్తేనే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు. ఇప్పుడే ప్రజల తరఫున పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. రాహుల్ ప్రధాని అయితేనే ఈ ఓట్ల పంచాయతీ ఆగుతుంది. దుర్మార్గ పాలనకు ముగింపు పలికి మంచి పాలన ప్రారంభమవుతుంది" అని పేర్కొన్నారు.

**ఓటర్లకు రక్షణ కల్పించాలి**

ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఓటర్ల సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. "కాంగ్రెస్‌కు అనుకూల ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. వాటిని అడ్డుకోవాలి. ఓటర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మీదే" అని బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లకు చెప్పారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఓటర్ల జాబితాను పరిశీలించి అనుమానాస్పద మార్పులను వెంటనే గుర్తించాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు తొలగింపుకు గురైతే వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

**నాలుగు దఫాలుగా సమావేశాలు**

ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు వరుసగా నాలుగు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జగ్గారెడ్డి తెలిపారు. జూలై 6న మరోసారి సమావేశమై లోతుగా చర్చిద్దామని పేర్కొన్నారు. ప్రతి సమావేశానికి బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లు, గెలిచిన, ఓడిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. "282 మంది బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. ఇది సాధారణ కార్యక్రమం కాదు.. పార్టీ భవిష్యత్తుకు సంబంధించిన అంశం" అని అన్నారు.

**గుర్తింపు కార్డులు జాగ్రత్త**

సమావేశంలో బీఎల్‌ఏలకు గుర్తింపు కార్డులు అందజేశారు. "మీకు ఇచ్చిన కార్డులను జాగ్రత్తగా కాపాడుకోండి. మీ పనితీరు ఆధారంగానే మీ గుర్తింపు ఉంటుంది. పార్టీ మీ పనిని గమనిస్తోంది" అని జగ్గారెడ్డి హెచ్చరించారు. పార్టీ శ్రేణులు ప్రజల మధ్య ఉండి ఓటర్లలో నమ్మకం కల్పించాలని, ఎలాంటి అపోహలు రానీయొద్దని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ సమయంలో ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు తెలుసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్‌తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు, ఇంచార్జ్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 24, 2026:**

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుప్పల్వానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎ.డి.ఎస్.ఎల్.ఆర్. శ్రీనివాస్, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమర్థవంతంగా చేపట్టడం జరుగుతుందని, ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని, అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేయడం జరుగుతుందని, వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కొన్నంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 24**

తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాల, కేరళ మోడల్ స్కూల్ లో. మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ . లక్ష్మతి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించి చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీసే సామాజిక సమస్యగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు స్నేహితుల ప్రభావం, తప్పుడు ప్రచారం లేదా కుతూహలం కారణంగా మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, రవాణా, నిల్వ, విక్రయం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు



# ప్లాస్టిక్ వాడకం వద్దు - పర్యావరణం ముద్దు

## నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల, యాజమాన్యం

**జగిత్యాల మీడియా టుడే- జూన్ 24**




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల, యాజమాన్యం, సిబ్బంది పిలుపునిచ్చారు. జగిత్యాలలోని నేత్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు, యాజమాన్యం, సిబ్బంది కలిసి బుధవారం "ప్లాస్టిక్ వాడకం వద్దు -- పర్యావరణం మనకు ముఖ్యం" అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే సింగిల్ - యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల సూచించారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్ర లేదా జూట్ బ్యాగులను ఉపయోగించాలని డా.హర్షిణి పెనాల ప్రజలను కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, చిన్న చిన్న మార్పుల ద్వారా పెద్ద ఫలితాలను సాధించవచ్చని డా.హర్షిణి పెనాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం సంపత్ కుమార్, సుబాన్, వంశీ, సిబ్బంది అలేఖ్య, ప్రణీత, మనోజ, నరేందర్ పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిల చెల్లింపుకు అధికారుల నిరసన

## - డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిక

**మణుగూరు, జూన్ 24(మీడియా టుడే):**

కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో అధికారులు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు ఏరియాకు చెందిన అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా గళం వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పే అప్‌గ్రేడేషన్‌ను వెంటనే అమలు చేయాలని, అలాగే గత రెండేళ్లుగా బకాయిగా ఉన్న పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పే (ప్రా) మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో అధికారులు తమ డిమాండ్లకు సంబంధించిన వివరాలు, రికార్డులను ప్రదర్శిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపారు. సింగరేణి అభివృద్ధిలో అధికారుల సేవలను గుర్తించి, వారి న్యాయమైన సమస్యలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .అధికారుల సమస్యలపై యాజమాన్యం అత్యవసరంగా నిర్ణయం తీసుకోకపోతే వచ్చే సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు, వర్క్-టు-రూల్ ఉద్యమం, పెన్‌డౌన్, విధుల బహిష్కరణ కార్యక్రమాలతో పాటు అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మణుగూరు ఏరియాకు అధికారులు పాల్గొని తమ ఐక్యతను చాటారు.




# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

# భువనగిరి ఎంఆర్ టి డివిజన్ అధ్యక్షునిగా పూస శ్రీశైలం ఎన్నిక



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 24:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రాంతీయ సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షులు పి యాదగిరి అధ్యక్షన యాదాద్రి ప్రాంతీయ కార్యదర్శి ఎస్ అమర్నాథ్ బుధవారం సమావేశం లో ఎం ఆర్ టి డివిజన్ ఎలక్షన్స్ లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులుగా పూస శ్రీశైలం జేఎల్ఎం యాదాద్రి వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల ఉపేందర్ రెడ్డి జేఎల్ఎం సెక్రటరీగా గుమ్మల్ల సుధాకర్ అదనపు కార్యదర్శి ఎం రామకృష్ణ జేఎల్ఎం ట్రెజరర్ గా కే నాగప్రసాద్,ఎల్ శ్రీనివాస్ రెడ్డి ఎన్నుకోబడినది,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి, సాయిబాబు నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మార్పీ డివిజన్ అధ్యక్షులు పూస శ్రీశైలంకి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తదనంతరం మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల అందరికీ ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలాగా కృషి చేస్తానని పిఆర్సి కోసం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వచ్చే విధంగా యూనియన్ నాయకత్వం పనిచేస్తుందని అన్నారు ఉద్యోగుల సంక్షేమ సంస్థ బలోపేతం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటిస్తామని తెలపడం జరిగింది మరియు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఎమ్మార్పీ భువనగిరి డివిజన్ అధ్యక్షులు పూస శ్రీశైలం మాట్లాడుతూ నా యొక్క ఎన్నికకు సహకరించిన నాతోటి ఉద్యోగస్తులకు అందరికీ పేరుపేరునా అభినందనలతో రాష్ట్ర కమిటీ సభ్యులకు సలహాదారుల కమిటీ సభ్యులకు అందరికీ నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఉద్యోగ కార్మికుల సమస్యల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఉద్యోగ కార్మికుల యొక్క సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానని ప్రతి ఒక్క ఉద్యోగ కార్మికునికి అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలోసలహాదారుడు లక్ష్మణరావు భువనగిరి డివిజన్ కార్యవర్గం చౌటుప్పల్ డివిజన్ కార్యవర్గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయిబాబు టి జి ఎస్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు ఏ వేణు,కంపెనీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ వెంకన్న కంపెనీ అదనపు కార్యదర్శి ఎం భాస్కర్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి జైపాల్ రెడ్డి ఎన్ వెంకటయ్య పాటు మాజీ అదనపు కార్యదర్శి గోపాల్ సీనియర్ నాయకులు జి సురేందర్ రెడ్డితో పాటు కార్మిక సోదర సోదరిమనులు పాల్గొన్నారు.

# బాసర ఆలయానికి రక్షణ లేదు పడకంటి రమాదేవి.

**బాసర జూన్ 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



నిర్మల్ జిల్లా బాసర లోని జ్ఞాన ఆలయంలో సరస్వతి ఆలయ పై అంతస్తులో ఉన్న మహంకాళి అమ్మవారి ఆలయంలోకి మంగళవారం అర్ధరాత్రి సమయంలో చొరబడిన దుండగులు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం, హుండీని అపహరించిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే. దొంగలు సీసీటీవీ కెమెరాలపై గుడ్డలు కప్పి చోరీకి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అనంతరం హుండీలోని నగదును తీసుకుని ఖాళీ హుండీని సమీపంలోని వ్యాసగుడి ప్రాంతంలో పడేసి పరారైనట్లు విషయం కూడా తెలుసు అని భారీ సెక్యూరిటీ ఉండగా దొంగతనం జరగడం దురదృష్టకరం అని అమ్మవారిని రక్షణ లేకుండా పోయిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఖండించారు. పోలీస్ వారు ఇప్పటివరకు కూడా దొంగను పట్టకులేరు అని రమాదేవి అన్నారు. బాసర ఆలయంలో పక్కనే పోలీస్ స్టేషన్ ఉన్న ఆలయంలో దొంగతనం జరగడం చాలా బాధాకరణం విషయం అని ఆలయంలో సెక్యూరిటీ పెంచాలని కోరారు..కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో దొంగతనాలు చాలా జరుగుతున్నాయని దేవాలయం నుంచి ఆదాయం తీసుకుంటున్నారు తప్ప ఆలయానికి అభివృద్ధి చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం హయంలో రాష్ట్రంలోని 300 దేవాలయాలు నిర్మించామని వారు తెలిపారు. ఇటీవల బాసర గోదావరి స్థానాల ఘాటు వద్ద రక్షణ లేకుండా పోయింది దాదాపు ఏడుగురు కుటుంబాలు గోదావరిలో మునిగి ప్రాణులు పోయిన రోజులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆంగ్లంలో మైనింగ్ ఇసుక దందలు ప్రతి ఒక్క కార్యక్రమం కార్యాలయంలో డబ్బులు లేని పని కావడం లేదని విమర్శించారు బాసర ఆలయంలో సెక్యూరిటీ పెంచాలని పోలీస్ సిబ్బందికి కోరారు.

# మెదక్ జిల్లాలో విద్య సౌకర్యాలను మెరుగు పరచాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**జిల్లా లో విద్య సౌకర్యాలు మరింత మెరుగు పడాలని**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులు ఆదేశించారు.**



**మెదక్ జిల్లా మీడియా టుడే జోన్ 24**

బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి జిల్లా విద్య అధికారి రాజు, మండల విద్య అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు, విద్య అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అవకాశాలు మెరుగు కోసం ప్రత్యేక అధికారులను నియమించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లా లో విద్య సౌకర్యాలు మరింత మెరుగు పరచడం కోసం ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల , కేజీబీవీ, మోడల్ స్కూల్, యు ఆర్ ఎస్ పాఠశాలల్లో, పెండింగ్ పనులు, మౌలిక వసతుల కోసం నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించి జిల్లాలో నాణ్యత గల విద్యను అందించడం కోసం పాటుపడాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం సమస్యలు ఉన్న ప్రభుత్వం విద్య సంస్థలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి బిజీబిజీ

## -పలు పెళ్లిళ్లు, శుభకార్యాలకు హాజరు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 24 :**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం హైదరాబాద్, శామీర్‌పేట, హనుమకొండతోపాటు మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో పలు వివాహ వేడుకలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు హాజరై సందడి చేశారు. మడికొండ లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన డాక్టర్ కోమల్ల నాగార్జున రెడ్డి పుత్రిక డాక్టర్ సిరిచందన వివాహానికి సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాశీస్సులు అందజేశారు.అనంతరం శంకరపట్నం మండలం గొల్లపల్లిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో డాక్టర్ కవ్వంపల్లి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలు, గ్రామీణ ఆధ్యాత్మిక వేడుకలు సామాజిక ఐక్యతకు నిదర్శనమని అన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఇటువంటి శుభకార్యాలు ప్రజల మధ్య సోదరభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ప్రజల సంతోషాల్లో భాగస్వాములు కావడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, అందుకే వివాహాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక వేడుకలకు హాజరవుతూ ప్రజలతో మమేకమవుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని, ప్రతి వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం పలు వివాహాలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి గ్రామశాఖ పార్టీ అధ్యక్షుడు రవీందర్ తోపాటు పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.పరామర్శతీవ్ర అస్వస్థతకు గురై కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శంకరపట్నం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి తిరుపతిని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి ఆరోగ్య పరిస్థితి గురించి ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా వైద్యులను ఆయన సూచించారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావుతోపాటు శంకరపట్నం మండలానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

# విలేకరిపై దాడి చేసినవారిని వెంటనే శిక్షించాలి

## జనసేన నాయకులు శాఖమూరి యాదగిరి

**మెదక్ జిల్లా, నర్సాపూర్ మీడియా టుడే జూన్ 24**




నార్సింగి మండల విలేఖరి రాఘవేంద్ర పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని నర్సాపూర్ జనసేన నాయకులు శాఖమూరి యాదగిరి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే విలేకరులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దాడికి పాల్పడ్డ వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేగాక జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు.

# టాటా ఏ ఐ ఏ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 24:**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాల యాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కుటుంబ యజమాని అనుకోకుండా మరణిస్తే కుటుంబం రోడ్డున పడకుండా ఇన్సూరెన్స్ కుటుంబాలను కాపాడుతుంది అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ 13 వ వార్డు కౌన్సిలర్ లు బత్తుల వాణి విప్లవ్ ఊడుగు జ్యోతి రమేష్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పబ్బు రాజు గౌడ్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ బిజినెస్ అసోసియేట్ కొండ వెంకటరమణారెడ్డి, ఫణి కుమార్, దిల్సుక్నగర్ బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ రావు, ట్రైనింగ్ ఆఫీసర్ శర్మ, ఏబీఎం మురళి, శ్రీధర్, శివం సింగ్, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓర్సూర్,మాటూర్ గ్రామాల మధ్య నరకప్రాయమైన రోడ్డు

**మీడియా టుడే, జూన్24/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలంలోని ఓర్సూర్ మరియు మార్సూర్ వయా పెద్దబావి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు తారు తేలిపోయి ప్రయాణించటానికి వాహనదారులకు, ప్రయాణికుల నరకప్రాయంగా మారిన రోడ్డు.ఈ రోడ్డుపై మట్టిపోయడంతో ఈ మధ్య కురిసిన వర్షానికి బురద మయంగా మారింది. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటేనే వణుకు పుడుతుంది అని ఇరు గ్రామాల ప్రజలు భాధతో తెలిపారు.ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాలు గడుస్తున్నాను పట్టించే లేదు. స్థానిక ఎమ్మెల్యే ఈ రోడ్డు కుండా ప్రయాణిస్తున్నను వారికి ఏలాంటి భాధ కనిపించటంలేదు. మరి ప్రజల గురించి పట్టింపు లేని ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఉండికూడా లేనివారిగానే ఉన్నదీ. మా రోడ్డు బాగు చేసింది ఎప్పుడో?మాకు ఈ తిప్పలు తప్పేది ఎప్పుడో అంటున్న ఆయాగ్రామాల ప్రజలు.

# డ్రగ్స్‌కు దూరంగా.. లక్ష్యాల వైపు యువత అడుగులు వేయాలి : సీఐ విశ్వేశ్వర్

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గీసుగొండ పోలీసుల అవగాహన ర్యాలీ, పోటీలు




**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 24 ,మీడియా టుడే.**

గీసుగొండ, మండలం యువత దేశ భవిష్యత్తు అని, మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్ సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గీసుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గీసుగొండ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక నినాదాల రచన, క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి గ్రామ ప్రధాన వీధుల వరకు భారీ అవగాహన ర్యాలీ చేపట్టి మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజలకు చైతన్యం కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించిన నినాదాలతో ర్యాలీలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు.కార్యక్రమంలో మాట్లాడిన సీఐ విశ్వేశ్వర్, మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్, పొగాకు వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, చదువు, క్రీడలు, సృజనాత్మక రంగాల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సమిష్టి బాధ్యత ఎంతో కీలకమని అన్నారు.అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, డ్రగ్-ఫ్రీ సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గీసుగొండ పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అందని డయాలసిస్ సేవలు

**ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లోపం**

**డయాలసిస్ సెంటర్ లో ఉపెందర్,హరిష్ .చెప్పిందే వేదం ,**

**ఆడిందే ఆట - కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన అంటే ఇదేనా**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**



**చిగురు మామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 24 :**

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత ప్రభుత్వంలో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు షుగర్ బిపి వ్యాధి గ్రస్తులు ఎక్కువ అవుతున్నారని ప్రతిష్టాత్మకంగా 5 బెడ్లతో కూడిన డయాలసిస్ సెంటర్ మంజూరి చేసినప్పటికీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి పర్యవేక్షణ లోపం వల్ల రోగులకు సరైన సేవలు అందించడం లేదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు.బుధవారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం సుందరగిరికి చెందిన ఎల్కపెల్లి కనకరాజు డయాలసిస్ కొసం ఆసుపత్రికి వస్తే ఆధార్ కార్డు ఆఫ్ డేట్ లేదంటు ట్రిట్ మెంట్ చేయమంటు వారం రోజులుగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆధార్ కార్డు అఫ్ డేట్ ఏదైనా సాంకేతిక సమస్యలు వుంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రోగులకు వైద్య సేవలు అందించాల్సింది, రోగులకు వైద్య సేవలు చేయకుండా డయాలసిస్ టెక్నిషియన్స్ అమ్మపురం ఉపేందర్, హరీష్, రోగులను ఇబ్బంది పెట్టడం సరికాదని మానవత్వంతో ఆలోచించి ఆసుపత్రికి వచ్చిన రొగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు ఈ ఆసుపత్రిలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి పర్యవేక్షణ పనితీరు ఇంకా మారలని ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు భవిష్యత్తు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా కమ్యునిటి హెల్త్ సెంటర్ (డి.సి.హెచ్)ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్ కోరారు.

# నేర నియంత్రణలో టెక్నాలజీ వినియోగించాలి

**జహీరాబాద్, జోగిపేట, పుల్కల్, హత్నూర పోలీస్ కార్యాలయాల తనిఖీలో డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ ఆదేశాలు**

**పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి**



**సంగారెడ్డి జిల్లా, జూన్ 24 (మీడియా టుడే ప్రతినిధి )**

సంగారెడ్డి జిల్లాలో వార్షిక తనిఖీల సందర్భంగా జోగులాంబ జోన్--ఎ×× డీఐజీ, చార్మినార్ జోన్--ఎ× ఇన్‌చార్జ్ ఎల్.ఎస్.చౌహాన్, ఐపీఎస్. బుధవారం జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయం, జోగిపేట సర్కిల్ కార్యాలయం, పుల్కల్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్యరెడ్డితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి అనంతరం పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను పరిశీలించారు.డీఎస్పీ కార్యాలయంలో కేసుల రికార్డులను పరిశీలించిన డీఐజీ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచారాలు, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. సబ్‌డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వేగంగా ఛేదించాలని ఆదేశించారు.

**నిమ్జ్‌తో పెరగనున్న ఆర్థిక నేరాలు**

జహీరాబాద్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని, నిమ్జ్ రాకతో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని డీఐజీ పేర్కొన్నారు. అదే సమయంలో ఆర్థిక నేరాల ముప్పు కూడా పెరిగే అవకాశముందని హెచ్చరించారు. అనుమానిత ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని సూచించారు.రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన జహీరాబాద్‌లో అక్రమ రవాణా జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొంటూ చెక్‌పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్‌స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాల నిఘా పెంచాలని సూచించారు.

**ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని భరోసా కల్పించాలని డీఐజీ సూచించారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ హిస్టరీషీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పాపిలాన్ డివైస్ ద్వారా వేలిముద్రలను తనిఖీ చేసి పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు.

**ఆధునిక సాంకేతికతపై అవగాహన అవసరం**

సీసీటీఎన్ఎస్--2.0, టీఎస్‌కాప్, హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్, సీఈఐఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాంకేతిక వ్యవస్థలపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం,సమాజంలో జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని డీఐజీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యపరచాలని చెప్పారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని డీఐజీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్యగౌడ్, జోగిపేట సీఐ అనిల్‌కుమార్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా రూపకల్పనలో అర్హులైన ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 24**

ఓటరు జాబితా రూపకల్పనలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం ఇల్లందు క్లబ్ హౌస్ నుండి కలెక్టరేట్ వరకు 2కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహణకు ఓటరు జాబితా సమగ్రంగా , పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం(ఎస్ఐఆర్-2026)లో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా ఖచ్చితత్వంపై ఎన్నికలు నిర్వహణ ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నమోదుచేసుకోవాలని సూచించారు. అలాగే ఇప్పటికే నమోదు చేసుకున్న ప్రజలు ఫ్త్రిజూం://ఙశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ లో తమ పేర్లు ను తనిఖీ చేసుకోవాలని, అవసరమైతే సవరణలు, మార్పులు, చేర్పులు చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ ఇంటింటికి వస్తారని ప్రజలు ఎన్యూమరేషన్ ఫారాలు నింపి ఇవ్వాలని అన్నారు. పారదర్శకమైన, సమగ్రమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తుల వివరాలు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించేందుకు (సర్) కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రక్రి యకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మృతి చెందిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం ద్వారా మరింత ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపకల్పన చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ముఖ్యలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా అలాగే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఓటర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాలు, క్లెయిమ్స్‌కు సంబంధించిన వివరాలకు సంబం ధించి బూత్ లెవెల్ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని అన్నారు. అర్హులకు ఓటు హక్కు కల్పించడం ఎంత ముఖ్యమో అనర్హులను ఓజరు జాబితా నుండి తొల గించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎఎస్పీ నరేష్ కుమార్,డీఆర్వో వసంత కుమారి,ఆర్డిఓ హరికృష్ణ,శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు,ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, అన్ని శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

మీడియా టుడే, జూన్23/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామ వాస్తవ్యులు గడ్డం వీరాస్వామి - కావేరిల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణ రెడ్డి,గుండాల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ పాల్గొన్నారు.



# డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మీడియా టుడే రిపోర్టర్




మల్లన్నపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఈరోజు గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ మరియు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక పరంగా తీవ్రమైన నష్టాలు కలుగుతాయని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి భవిష్యత్తు కోసం చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖకు సహకరించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్ఐ గారు పిలుపునిచ్చారు.

## నూతన వధువరులను ఆశీర్వదించీన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లాంల సంజీవరెడ్డి

మీడియా టుడే, జూన్24/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



ఘట్కేసర్ నారాయణ గార్డెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్ మేనకోడలు శాలిని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో చామపూర్ గ్రామ సర్పంచ్ వాకిటి లింగారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి సంజీవరెడ్డి, మరియు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వల్లల నవీన్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి అనిల్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల లైబ్రరీకి పుస్తకాలు పంపిణీ చేసిన బాలెంల బాబు మహాజన్



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం బుధవారం రోజు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఉన్న గ్రంథాలయంకు పుస్తకాలను అన్నపూర్ణ ఫౌండేషన్ సామాజిక కార్యకర్త బాలెంల బాబు మహాజన్ పుస్తకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి సబితా మాట్లాడుతూ స్వతహాగా ముందుకు వచ్చి బుక్స్ పంపిణీ చెయ్యడం శుభపరిణామం అని అన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటాద్రి మాట్లాడుతూ ఇంత పెద్ద పాఠశాలకు అన్ని రకాలుగా వసతులు ఉన్న కొంత మంది ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు ఆ విషయంపై స్థానికంగా ఉన్న నాయకులు చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలి అన్నారు.చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు తన కుమారుని తరుపున ప్రతి గ్రామానికి ఉచిత ఆటో సౌకర్యం కల్పించడం జరిగింది మరియు ప్రధాన ఉపాధ్యాయులు తరుపున పదవ తరగతిలో మొదటి, ద్వితీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు మూడు వేల రూపాయలు , రెండు వేల రూపాయలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అన్నపూర్ణ ఫౌండేషన్ సామాజిక కార్యకర్త బాబుమహాజన్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతునటువంటి విద్యార్థులకు , పాఠశాలకు మా ఫౌండేషన్ తరుపున ఏదో ఒకరకమైన సహాయం చెయ్యడం జరుగుతుంది.ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న మా మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి రావాలని కోరుకుంటూ ఉన్నాము అని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు స్థానిక ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్ ,సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ , సీనియర్ రిపోర్టర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెపు పరమేష్, గుగ్గిళ్ళ భరత్, నిరటి పరశురామ్ ముదిరాజ్ , ఎడ్ల నాగరాజు , గుజ్జ మస్త్యగిరి, బాలెంల మదన్ , మంద నిలేష్, తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో ప్రాథమికొన్నత పాఠశాల పునః ప్రారంభం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పీ సీఈవో గ్రంథాలయ చైర్మన్

గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ను అభినందించిన ఉన్నతాధికారులు, నాయకులు,

మీడియా టుడే,జూన్ 24/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పునః ప్రారంభ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో శోభారాణి జిల్లా విద్యాధికారి బిక్షపతి జిల్లా గ్రంథాల చైర్మన్ అవేజ్ చిస్తి సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరై పలు తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలను సొంత ఖర్చు లతో అభివృద్ధి చేయడం సర్పంచ్ సంతోష్ శ్రీనివాస్ కు అభినందించారు. ఇలాంటి పాఠశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంతోషా శ్రీనివాస్ మాట్లాడుతూ వారి దాదాపు 16లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా కంప్యూటర్ ల్యాబ్, ఎల్ ఈ డి డిజిటల్ క్లాస్ స్క్రీన్ లు, వైఫై సీసీ కెమెరాలు అదునాతన టాయిలెట్లు, అర్ ఒ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ లు, మొక్కలు నాటించడం, అందమైన గ్రీనరీ ఏర్పాటు, క్రీడా సామాగ్రి, తరగతి గదులలో విద్యా విజ్ఞాన చిత్రపటాలు, సమావేశ వేదిక ఏర్పాటు, నూతన నాణ్యమైన ఫర్నిచర్, విశాలమైన వంటగది రూపకల్పన,ఆటో సౌకర్యం, అదనపు వాలంటీర్ ను నియమించడం,తదితర ఎన్నో అత్యున్నత ప్రమాణాలతో పునరుద్దరించి విద్యార్థుల సంఖ్య ఎంతో గణనీయంగా పెంచడం జరిగింది.వాటికి సంబందించిన ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథికీ హాజరైన వారికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రంగరాజన్,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఏ ఏ పి సి చైర్మన్ ఞ వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు, మహిళ లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి**

**మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని పోలీసులకు సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం జిలా బ్యూరో వాసు, జూన్ 24 (మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను సమీక్షించి, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్‌లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును వ్యక్తిగతంగా పరిశీలించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించిన ఎస్పీ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. గంజాయి హాట్‌స్పాట్‌లను గుర్తించి వాటిపై నిరంతర నిఘా ఉంచాలని, గంజాయి అక్రమ రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ గ్రామాలు, పట్టణాల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్-100కు కాల్ వచ్చిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సై మధు ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పంటే ప్రాణంగా భావించిన రైతురాలికి పంట నష్టం

**మండలం నుంచి జిల్లా వరకు హాట్ టాపిక్‌గా మారిన వ్యవహారం**



**జగదేవ్ పూర్ :జూన్24, (మీడియా టుడే)**

రైతు బాధ రైతుకే తెలుసు. వానకు, ఎండకు, చలికి తట్టుకొని ఆరుగాలం శ్రమించి పంటను పండిస్తాడు. భూమినే నమ్ముకొని జీవనం సాగించే రైతుకు పంటే ప్రాణం, భూమే ఆధారం. అలాంటి రైతు శ్రమతో పండించిన పంటలకు నష్టం జరిగిందనే ఆరోపణలు జగదేవపూర్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన బోల్లు యాదవ్వ అనే రైతురాలు తన భూమిలో పండించిన పత్తి, కంది పంటలను ధ్వంసం చేశారంటూ డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ కుడిక్యాల నాగభూషణం, బీజేపీ జిల్లా నాయకుడు కుడిక్యాల రాములుపై ఆరోపణలు చేస్తున్నారు. సుమారు గత ఐదు రోజుల క్రితం తన భూమిలోకి ప్రవేశించి ట్రాక్టర్‌తో భూమిని దున్నించారని ఆమె ఆరోపించారు. ఈ ఆరోపణలు, నమోదైన కేసు ప్రస్తుతం జగదేవపూర్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా రైతురాలు కన్నీటి పర్యంతమవుతూ మాట్లాడుతూ, "ఈ భూమిని 40 సంవత్సరాల క్రితం కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేశాను. ఉపాధి కోసం పట్నానికి వలస వెళ్లి ఎన్నో కష్టాలు పడి సంపాదించిన సొమ్ముతో ఈ భూమిని తీసుకున్నాను. భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న నాకు ఈ పరిస్థితి రావడం చాలా బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను అర్థం చేసుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యతాయుతమైన హోదాల్లో ఉన్న వ్యక్తుల పేర్లు ఇలాంటి వివాదాల్లో వినిపించడం పట్ల స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు నష్టం జరిగిందనే ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి రైతురాలికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి కేసు నమోదైనట్లు సమాచారం. అయితే కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నందున ఆరోపణలపై తుది వాస్తవాలు విచారణ అనంతరం తేలనున్నాయి. రైతురాలికి న్యాయం చేయాలని, ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# ఓటర్ జాబితా సవరణలో ప్రజలు సహకరించాలి

**కల్వకుర్తిఆర్డీఓ జనార్దన్ రెడ్డి**




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 24**

భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోజూన్ 25,2026 నుండి ప్రారంభం కానున్న స్పెషల్ఇంటెన్సివ్‌రివిజన్(ఎస్ఐఆర్)కార్యక్రమాన్నివిజయవంతంచేయడం జరిగిందనికల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్ రెడ్డి తెలిపారు.బుధవారం కల్వకుర్తి పట్టణ తహసీల్దార్ (ఎమ్మార్వో)ఇబ్రహీంఆధ్వర్యంలో ఎస్ఐఆర్-2026 కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు 2కె రన్ నిర్వహించారు.ఎమ్మార్వో కార్యాలయం నుండిహైదరాబాదు చౌరస్తావరకు నిర్వహించిన ఈ ర్యాలీలో అధికారులు,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం హైదరాబాద్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీఓ జనార్దన్ రెడ్డిమాట్లాడారు.భారత ఎన్నికల సంఘంఅర్హులైనప్రతిపౌరుడినిఓటరు జాబితాలో చేర్చడం,అనర్హులపేర్లనుతొలగించడం లక్ష్యంగాస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని,ప్రజలు తమపూర్తి వివరాలను అందించిఫారాలను సక్రమంగాని ంపాలని సూచించారు.ఫారంలో ప్రస్తుత ఫోటో,ఆధార్ నంబర్,ఫోన్ నంబర్, తల్లిదండ్రులు లేదా జీవిత భాగస్వామి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే 2022 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జాబితాలో ఉన్న తల్లిదండ్రులు లేదా తాతమ్మల వివరాలను కూడానమోదుచేయాల్సి ఉంటుందని చెప్పారు."మీ ఓటు మీ బాధ్యత.ప్రతి ఓటరుతమవివరాలను ఓటరు జాబితాలో నవీకరించుకోవాలి. బీఎల్‌వోలు ఇంటికి వచ్చినప్పుడు వారికి పూర్తి సహకారం అందించాలిఅని ఆర్డీఓ జనార్దన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం,మున్సిపల్ కమిషనర్ మహ?

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్

# భువనగిరి ఎంఆర్టీ డివిజన్ అధ్యక్షునిగా ఎన్నికైన పూస శ్రీశైలం



మీడియా టుడే, జూన్24/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:

యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రాంతీయ సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షులు పి. యాదగిరి అధ్యక్షన యాదాద్రి ప్రాంతీయ కార్యదర్శి ఎస్. అమర్నాథ్ బుధవారం రోజు సమావేశంలో ఎంఆర్టీ డివిజన్ ఎలక్షన్స్ లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులుగా పూస శ్రీశైలం జేఎల్ఎం యాదాద్రి వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల ఉపేందర్ రెడ్డి జేఎల్ఎం సెక్రటరీగా గుమ్మల్ల సుధాకర్ అదనపు కార్యదర్శి ఎం రామకృష్ణ జేఎల్ఎం ట్రెజరర్ గా కే నాగప్రసాద్,ఎల్.శ్రీనివాస్ రెడ్డి ఎన్నుకోబడినారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయిబాబు నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మార్టీ డివిజన్ అధ్యక్షులు పూస శ్రీశైలంకి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.తదనంతరం మాట్లాడుతూ ఉద్యోగ కార్మికులు అందరికీ ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలాగా కృషి చేస్తానని పిఆర్సీ కోసం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వచ్చే విధంగా యూనియన్ నాయకత్వం పనిచేస్తుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమ సంస్థ బలోపేతం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటిస్తామని తెలపడం జరిగింది మరియు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఎమ్మార్టీ భువనగిరి డివిజన్ అధ్యక్షులు పూస శ్రీశైలం మాట్లాడుతూ నా యొక్క ఎన్నికకు సహకరించిన నాతోటి ఉద్యోగస్తులకు అందరికీ పేరుపేరునా అభినందనలతో రాష్ట్ర కమిటీ సభ్యులకు సలహాదారుల కమిటీ సభ్యులకు అందరికీ నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉద్యోగ కార్మికుల సమస్యల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఉద్యోగ కార్మికుల యొక్క సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానని ప్రతి ఒక్క ఉద్యోగ కార్మికునికి అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలోసలహాదారుడు లక్ష్మణరావు భువనగిరి డివిజన్ కార్యవర్గం మరియు చౌటుప్పల్ డివిజన్ కార్యవర్గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు, టిజిఎస్పీడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు ఎ.వేణు,కంపెనీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్. వెంకన్న, కంపెనీ అదనపు కార్యదర్శి ఎం. భాస్కర్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష- కార్యదర్శులు టి. జైపాల్ రెడ్డి ఞ ఎన్. వెంకటయ్యల తోపాటు మాజీ అదనపు కార్యదర్శి గోపాల్,సీనియర్ నాయకులు జి. సురేందర్ రెడ్డిల తోపాటు కార్మిక - సోదర సోదరిమనులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి పై విచారణ

**జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ - చంద్రశేఖర్ గౌడ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 24:**

ఈ నెల 22 వ తేదీ ఉదయం భూపాల పల్లి ఆర్టిఓ ఆఫీస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ ను విచారణ అధికారిగా నియమించింది.ఈవిచారణ లో భాగంగా బుధవారం విచారణ అధికారి చంద్ర శేఖర్ గౌడ్ భూపాలపల్లికి విచ్చేసి సమగ్ర విచారణ చేపట్టారు.ఈ విచారణలో భాగంగా మొదట గణపురం పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. సంఘటనకు సబంధించి పోలీసులు చేపట్టిన ప్రాథమిక దర్యాప్తు వివరాలను స్టేషన్ సి ఐ కరుణాకర్ రావు,ఎస్ ఐ అశోక్ లను అడిగి తెలుసుకున్నారు.తర్వాత లారీ డ్రైవర్ ను, లారీ ఓనర్ మరియు హార్వెస్టర్ డ్రైవర్ ను విచారించారు.తర్వాత జెన్ కో అధికారులతో సమావేశమయ్యి ఆ రోజు లారీ లో ఉన్న బొగ్గు వివరాలు తెలుసుకున్నారు. తర్వాత సంఘటనా స్థలానికి చేరుకుని నలుగురు ప్రత్యక్ష సాక్షులను విచారించారు.సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసి సంఘటన జరిగిన పరిస్థితులను విశ్లేషించారు.సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు.తర్వాత బొగ్గు లోడింగ్ పాయింట్ అయిన తాడిచర్ల కు వెళ్లి అక్కడ ఓపెన్ కాస్ట్ ప్రతినిధులతో సమావేశమయ్యి ఆరోజు ఆ లారీ లోడ్ రికార్డులను పరిశీలించారు.విచారణ అధికారి చంద్ర శేఖర్ గౌడ్ వెంట మోటారు వాహన తనిఖీ



అధికారులు జంగ్గీ శ్రీనివాస్, శివపల్లి శ్రీనివాస్, బారగాడి శ్రీనివాస్, గణపురం సిఐ కరుణాకర్ రావు, ఎస్ ఐ అశోక్ , భూపాలపల్లి ఏఎంవిఐ లు ఫాహిమాసుల్తానా,సుందర్ లాల్,శ్రీనివాస్ ఉన్నారు.ఒకటి రెండు రోజుల్లో సంఘటన కు సంబంధించిన ప్రాథమిక నివేదిక వివరాలను రవాణా కమిషనర్‌కుఅందజేయనున్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 24**



పల్స్ పోలియోను విజయవంతం చేయండిజయశంకర్ భూపాలపల్లి లో ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు.పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని కోరారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు మొత్తం 34728 మందివీరికి 296 బూతులు ఏర్పాటు చేసి,14 మొబైల్ టీంలు ,14 ట్రాన్సిస్ట్ టీమ్స్, ఏర్పాటు చేసి 1184 మంది ఏఎన్ఎమ్స్ ఆశాలు డాక్టర్లు విధులు నిర్వహించనున్నట్లుగా చేయడం జరిగినది.25 హైరిస్ ఏరియాను గుర్తించి అందులో 137 చిల్డ్రన్ లను గుర్తించడం జరిగినది.ఈ కార్యక్రమమును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా 100% అందరూ పోలియో చుక్కలు హెచ్ ఓ తెలియజేశారు.

# 20 ఏళ్ల భూ వివాదం అన్నపై హత్యాయత్నం చేసిన తమ్ముడు అరెస్ట్

### ఇనుప రాడ్‌తో ప్రాణాంతక దాడి

### పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 24,మీడియా టుడే.**




గీసుగొండ,మండలం లో భూ వివాదం నేపథ్యంలో సొంత అన్నపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల కథనం ప్రకారం, అనంతారం గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య పూర్వీకుల భూమి పంపకాల విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. గ్రామ పెద్దల సమక్షంలో భూమి కొలతలు వేస్తున్న సమయంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, అది తీవ్ర ఘర్షణకు దారితీసింది.ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు పదునైన ఇనుప రాడ్‌తో అన్నపై దాడి చేశాడు. బాధితుడు తనను తాను రక్షించుకునే ప్రయత్నంలో చేతికి తీవ్ర గాయాలయ్యాయి. మరోసారి దాడి చేయబోయే సమయంలో అక్కడే ఉన్న గ్రామ పెద్దలు అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.బాధితుడి ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన అనంతరం పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, బుధవారం అనంతారం గ్రామంలోని తన పొలం వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.నేరాలకు పాల్పడిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని, ప్రజలు వివాదాలను శాంతియుత మార్గంలో పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు.


# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 24**

: పల్స్ పోలియోను విజయవంతం చేయండిజయశంకర్ భూపాలపల్లి లో ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు.పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని కోరారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు మొత్తం 34728 మందివీరికి 296 బూతులు ఏర్పాటు చేసి,14 మొబైల్ టీంలు ,14 ట్రాన్సిస్ట్ టీమ్స్, ఏర్పాటు చేసి 1184 మంది ఏఎన్ఎమ్స్ ఆశాలు డాక్టర్లు విధులు నిర్వహించనున్నట్లుగా చేయడం జరిగినది.25 హైరిస్ ఏరియాను గుర్తించి అందులో 137 చిల్డ్రన్ లను గుర్తించడం జరిగినది.ఈ కార్యక్రమమును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా 100% అందరూ పోలియో చుక్కలు హెచ్ ఓ తెలియజేశారు.


# గుండాల అంగడి సంతను సందర్శించి,స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూన్24/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని అంగడి సంతను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి సంతలో తిరుగుతూ వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.స్థానికుల విజ్ఞప్తి మేరకు కూరగాయల మార్కెట్ ప్రాంతంలో తగినంత వెలుతురు లేకపోవడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన బీర్ల అయిలయ్య మార్కెట్‌లో అవసరమైన వీధి లైట్లు (స్ట్రీట్ లైట్లు) ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన స్వయంగా అంగడి సంతలో కూరగాయలు కొనుగోలు చేసి సాధారణ ప్రజలతో మమేకమయ్యారు. సంతలో ఉన్న వ్యాపారులు, మహిళలు, రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తర్వాత ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడిన బీర్ల అయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం సక్రమంగా అందుతున్నదా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పథకం అమలుపై మహిళల అభిప్రాయాలను స్వయంగా విని, సేవల నాణ్యతపై వివరాలు సేకరించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. స్థానికులు కూడా ఆయన సంత సందర్శనపై హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఇటిక్యాలలో బాలవికాస గ్రామసభ




**జగదేవ్ పూర్ :జూన్ 24,మీడియా టుడే**

జగదేవ్ పూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దీనా రాజలింగం, బాలవికాస్ మేనేజర్ మంజుల రెడ్డి హాజరై గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా గ్రామ సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, కార్యదర్శి రేఖ, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,పాలకవర్గ సభ్యులుకమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురుకులాలలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీ అనే కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్

## కెజిబివి పి.హెచ్ సి ఆకస్మిక తనిఖీ - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.



**– మహబూబ్‌నగర్. జూన్24(మీడియా టుడే):–**

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం లో పర్యటించిన జిల్లా కలెక్టర్.రాత పూర్వక అనుమతి లేకుండా హాజరు కాని మహమ్మదా బాద్ స్పెషల్ ఆఫీసర్ కు షోకాజ్ నోటీస్ జారీ.మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలో నిర్వహిస్తున్న మహమ్మదాబాద్ మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గండీడ్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కె. జి. బి. వి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కె. జి. బి. వి స్పెషల్ ఆఫీసర్ కుమారి శివలీల విద్యాశాఖ ఉన్నత అధికారుల అనుమతి లేకుండా గైర్హాజరైనట్టు గమనించిన కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ కి ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మదా బాద్ మండల కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు.మహమ్మదాబాద్ కె.జి.బి.వి తనిఖీలో ఉపాధ్యాయులు వరండాలో ఉండటానికి గమనించిన కలెక్టర్ వారి వారి తరగతులలో వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, టైం టేబుల్ ప్రకారం విద్యార్థులకు పాఠాలు బోధించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు,సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. 10వ తరగతి, 8వ తరగతి విద్యార్థుల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న విద్య బోధన, కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, ఉదయం అల్పాహారం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు ఎప్పుడు పాఠశాలకు చేరుకున్నారూ, వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే విషయాలను కూడా కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో మరుగుదొడ్ల సౌకర్యం ఎలా ఉంది, ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా, అనే విషయాల పై కూడా కలెక్టర్ విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడ కూరగాయలను సరిగా పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కె .జి.బి.వి నూతన భవన పనులను తనిఖీ చేశారు. కాంట్రాక్టర్, వర్కర్ల తో మాట్లాడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మండల విద్యాధికారికి కె .జి.బి. వి నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని ఆదేశించారు.

### పి.హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ నమోదవుతున్న ఓ.పి.నమోదు సంఖ్య, మందుల లభ్యత, గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, లేదా అనే అంశాలపై వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసవం జరిగిన ఓ మహిళతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయా అని ఆరా తీశారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మండల విద్య అధికారి జనార్ధన్, వైద్య అధికారి డా. చందు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి. జూన్24:–**

జిల్లాలో జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లనాపై ప్రమాదాల నివారణకు చేపట్టిన, రోడ్డు భద్రతా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ఎస్.పి డి. జానకితో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యల పురోగతిని సమీక్షించారు.గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు స్థితిని పరిశీలించిన కలెక్టర్, జడ్చర్ల మండలం గంగాపూర్ సమీపంలోని ఎన్‌హెచ్–167పై డివైడర్ నిర్మాణం, రంబుల్ స్ట్రిప్‌ల ఏర్పాటుపై వివరాలు అడిగారు. స్నేహా పౌల్ట్రీ సమీపంలో రంబుల్ స్ట్రిప్‌లు ఏర్పాటు చేసినట్లు, డివైడర్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాల్సి ఉందని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు.అమిస్తాపూర్ వద్ద ఎన్‌హెచ్–167 విస్తరణకు అడ్డుగా ఉన్న శ్మశానవాటిక తరలింపు అంశంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరలోనే తరలింపు ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. కొయిల్‌కొండ జంక్షన్ సమీపంలో రంబుల్ స్ట్రిప్‌ల ఏర్పాటు ఇప్పటికే పూర్తయిందని వెల్లడించారు.మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలో ప్రతిపాదించిన రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించిన డీపీఆర్‌ను రెండు నెలల క్రితమే ఉన్నతాధికారులకు పంపినా అనుమతులు రాకపోవడంపై కలెక్టర్ వెంటనే ఫాలోఅప్ చేసి అనుమతులు పొందాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు .పట్టణంలోని అశోక్ టాకీస్ వద్ద మీడియన్ ఏర్పాటు ప్రతిపాదనపై స్థానిక ఎమ్మెల్యే, ట్రాఫిక్ పోలీసుల సూచనల మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఆగస్టు మొదటి వారంలో పూర్తవుతాయని అధికారులు వివరించారు.ఎన్‌హెచ్–44పై పెద్దాయిపల్లి, రంగారెడ్డిగూడెం, పోలేపల్లి, మాచారం జంక్షన్లలో ప్రమాద నివారణ చర్యలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. పెద్దాయిపల్లి జంక్షన్ వద్ద అదనపు లైటింగ్ పనులను జూలై 15లోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మున్ననూర్ టోల్ ప్లాజా వద్ద అదనపు సైన్‌బోర్డుల అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న బోర్డులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. రాజాపూర్ జంక్షన్ వద్ద వై–ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించగా, ముదిరెడ్డిపల్లి వద్ద అండర్‌పాస్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమైందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. రైకల్ టోల్ ప్లాజా నుంచి అడ్డాకల్ వరకు ఎన్‌హెచ్–44పై అన్ని మీడియన్ ఓపెనింగ్‌ల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మూసాపేట్ జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ డి. జానకి పేర్కొనగా, అక్కడ రేడియం స్టిక్కర్లు, హెచ్చరిక బోర్డులు, అదనపు బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తామని



ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. ప్రమాద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.బూరెడ్డిపల్లి వద్ద దివిటిపల్లి–తాడిపత్రి మార్గంలో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను సమీక్షించిన కలెక్టర్, హైదరాబాద్ వైపు రహదారి పనులు పూర్తయ్యాయని, కర్నూలు వైపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. త్వరలోనే ట్రాఫిక్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని తెలిపారు.భూత్పూర్ ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద పాదచారుల భద్రత కోసం సైన్‌బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉడిపి హోటల్ సమీపంలో రంబుల్ స్ట్రిప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు తెలిపారు.జడ్చర్ల ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ సమస్యపై చర్చించిన కలెక్టర్, మహబూబ్‌నగర్ వైపు రహదారి విస్తరణ అవకాశాలను పరిశీలించాలని, పోలీసు శాఖతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించి సమస్యకు పరిష్కారం కనుగొనాలని సూచించారు. అలాగే పొన్నాకల్ జంక్షన్ వద్ద ప్రమాదకర మలుపు కారణంగా అదనపు రంబుల్ స్ట్రిప్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పిస్తాహౌస్, యెడిర, పాలకొండ రోడ్డు జంక్షన్ల వద్ద రంబుల్ స్ట్రిప్‌లు, బ్యారికేడ్ల పనులు పూర్తయ్యాయని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. బైపాస్ రోడ్డులోని మీడియన్ క్రాసింగ్‌ల వద్ద త్వరలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో డి.ఎస్ పి వెంకటేశ్వర్లు ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంధ్య, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఎన్‌హెచ్, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, రోడ్డు భద్రత నిపుణులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'మన' డ్రగ్స్ డి - అడిక్షన్ రిహాబిటేషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు,

## మాదకద్రవ్యాల వ్యసనానికి శాశ్వత విముక్తే లక్ష్యం.



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 24)**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (జూన్ 26) పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన వారోత్సవాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా, జిల్లా కేంద్రంలోని హమాలీ కాలనీలోని (వ్యసన విముక్తి కేంద్రాన్ని) 'మన' డి – అడిక్షన్ ఒ రిహాబిటేషన్ సెంటర్ ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, సందర్శించి, పరిశీలించారు. ఈ కేంద్రంలో మాదకద్రవ్యాలు మద్యం మరియు ఇతర వ్యసనాలకు బానిసైన వ్యక్తులకు అందించనున్న వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస కార్యక్రమాలు, యోగా, ధ్యానం, ప్రవర్తనా మార్పు శిక్షణ వంటి అంశాలపై కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, వ్యసనానికి బానిసైన వారికి సరైన సమయంలో చికిత్స, కౌన్సెలింగ్, పునరావాసం అందించడం ద్వారా వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతి గదులు, పరిశుభ్రత, భోజన సౌకర్యాలు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, రోగుల యొక్కరోజువారీ కార్యక్రమాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ చికిత్స పొందే ప్రతి వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా, సమాజంలో తిరిగి గౌరవప్రదమైన జీవితం గడిపేలా అన్ని విధాలా సహకారం అందించాలని కేంద్ర సిబ్బందికి సూచించారు. వ్యసనానికి బానిసైన వ్యక్తులను చిన్నచూపు చూడకుండా, వారికి కుటుంబ సభ్యులు అండగా నిలిచి ఇలాంటి వ్యసన విముక్తి కేంద్రాల్లో చికిత్స అందేలా ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. సరైన చికిత్స, కౌన్సెలింగ్, కుటుంబ సహకారం ఉంటే వ్యసనం నుంచి పూర్తిగా బయటపడి సాధారణ జీవితం గడపడం సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ ద్వారా జిల్లాకు వచ్చిన క్యారమ్ బోర్డు, చెస్ బోర్డు, పెయింటింగ్ కలర్స్ తదితర వినోద, సృజనాత్మక కార్యకలాపాలకు ఉపయోగపడే సామాగ్రిని జిల్లా ఎస్పీ డి అడిక్షన్ ఒ రిహాబిటేషన్ కేంద్రం కోఆర్డినేటర్, సిబ్బందికి అందజేశారు. వ్యసనాల నుంచి బయటపడే క్రమంలో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, సృజనాత్మకత పెంపొందించడంలో ఇటువంటి కార్యకలాపాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్, వ్యసన విముక్తి కేంద్రం కోఆర్డినేటర్ కృష్ణయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలేరుడివిజన్ స్థాయిరాజకీయ శిక్షణతరగతులను జయప్రదం చేయండి

## సిపిఐ(ఎం)పాలేరుడివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు



**నేలకొండపల్లి జూన్24 మీడియా టుడే ప్రతినిధి**

ఈనెల 28, 29, 30 తేదీలలో నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం కోరుతూ బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అనునిత్యం పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీకి ప్రతి ఒక్కరూ విరాళాల రూపంలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే రానున్న కాలంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను రూపొందించి ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త రాజకీయ సైదాంతి అవగాహనను పెంపొందించుకోవాలని, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వేలాది మంది రైతులు రైతు రుణమాఫీ, రైతు భరోసా ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్, పట్టాదారు పాస్ పుస్తకాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులైన అనేకమంది పేదలు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు రాకపోవడంతో పాటు ఏడాదికి 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక పథకాలు అమలుకు నోచుకోక నిత్యవసర వస్తువుల ధరల భారంతో పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కులాలు, మతాల మధ్య ఘర్షణలు పెడుతూ ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ పబ్బం గడుపుతుందని విమర్శించారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలను ఉధృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ డివిజన్, మండల నాయకులు, శాఖా కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

గురువారం, జూన్ 25, 2026

# పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-జూన్ 24:**
రాయికల్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగందుల లింగం గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్సీ ఎల్ రమణ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీష్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, మర్రిపెల్లి నారాయణ గౌడ్, కోయ్యాడి మహిపాల్, రుక్కు, ఓళ్ళాల గంగాధర్, స్వామిరెడ్డి, పులి మల్లేశం గౌడ్ తదితరులున్నారు.

## నిబందనలు పాటించకపోతే చర్యలు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 24:**
రాయికల్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఆవరణలో పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, ఇతర విద్యాసామగ్రిని విక్రయించడం విద్యా శాఖ నిబందనలు ఉల్లంఘించడం అవుతుందని... నిబందనలు పాటించకపోతే శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. తల్లిదండ్రులను నిర్దిష్ట పుస్తకాలు లేదా వస్తువులు కొనుగోలు చేయాలని బలవంతం చేయడం నిబంధనలకు విరుద్ధమని సూచించారు. పాఠశాల వాహనాలలో నిర్దేశిత సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించ కూడదని, విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల బస్సులు మరియు ఇతర వాహనాలలో అనుమతించబడిన పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదని అన్నారు. పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే-జూన్ 24:**
రాయికల్ మండలం ఒడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన వద్లూరి రాజేందర్ ఇటీవల దుబాయిలో గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబాన్ని జిడబ్ల్యూఎస్ దుబాయ్ అధ్యక్షులు, తెలుగు డ్రైవర్స్ హెల్పింగ్ గ్రూప్ అడ్మిన్ కిరణ్ కుమార్, గల్ఫ్ కార్మికులు..ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రేమ్, బిసి ఎస్సి ఎస్టి జేఏసీ నాయకులు తిరుపతి, బాబు, జీవన్ లు పరామర్శించి 58,800 రుపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా శంకర్, నాయకులు నాలువల రాము, ఈదుల లక్ష్మణ్, నాగుల రాజేశం, పాలేపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలల కనిష్ఠానికి క్రూడ్ ఆయిల్ ధరలు

**న్యూఢిల్లీ, జూన్ 24**
: అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గణనీయంగా తగ్గుతూ నాలుగు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల వరకు ప్రపంచ మార్కెట్లను కలవరపెట్టిన చమురు ధరలు ఇప్పుడు క్రమంగా దిగివస్తున్నాయి.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా--ఇరాన్ మధ్య శాంతి ప్రయత్నాలు ముందుకు సాగడం ఈ తగ్గుదలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ఫలితంగా సరఫరా అంతరాయం భయం తగ్గిపోవడంతో పెట్టుబడిదారుల ఆందోళన కూడా తగ్గింది.అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర సుమారు 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఒకే రోజులో ఈ రెండు సూచీలు ఒక శాతానికి పైగా పడిపోవడం గమనార్హం. గత నెల రోజుల వ్యవధిలో బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు 20 శాతానికి పైగా తగ్గాయి.ఇరాన్ సంక్షోభం ప్రారంభ సమయంలో హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా ప్రభావితమవుతుందనే ఆందోళనలు మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేశాయి. అయితే ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. నిలిచిపోయిన చమురు ట్యాంకర్లు తిరిగి రవాణాకు సిద్ధమవుతున్నట్లు సమాచారం రావడంతో మార్కెట్‌లో ఒత్తిడి తగ్గింది.
అమెరికా, ఇరాన్‌తో పాటు ప్రాంతీయ దేశాల మధ్య జరుగుతున్న దౌత్య చర్చలు కూడా పరిస్థితి మెరుగుపడటానికి దోహదపడుతున్నాయి. సరఫరాలో పెద్ద అంతరాయం ఉండకపోవచ్చనే అంచనాలు బలపడటంతో చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి.ఈ తగ్గుదల భారత్‌కు సానుకూలంగా మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత్ ఎక్కువగా ముడి చమురును దిగుమతి చేసుకుంటుండటంతో ధరలు తగ్గితే దిగుమతి వ్యయం తగ్గుతుంది. దాంతో ద్రవ్యోల్బణంపై ఒత్తిడి కూడా కొంత మేర తగ్గే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పాక్ గగనతలంలోకి ప్రవేశించిన ఎయిర్ ఇండియా విమానం

**న్యూఢిల్లీ, జూన్ 24**
ఢిల్లీ నుంచి అమృత్‌సర్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం సోమవారం రాత్రి అనుకోకుండా పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా దర్యాప్తు ప్రారంభించింది.సమాచారం ప్రకారం, రాత్రి 9.18 గంటలకు ఢిల్లీ నుంచి టేకాఫ్ అయిన ఆ విమానం 10.30 గంటలకు అమృత్‌సర్ చేరుకోవాల్సి ఉండగా, మార్గమధ్యంలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విమానం కొద్ది సెకన్ల పాటు పాకిస్థాన్ వైమానిక పరిధిలోకి ప్రవేశించింది.వెంటనే పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ నియంత్రణ అధికారులు పైలట్‌కు హెచ్చరిక సందేశాలు పంపినట్లు సమాచారం. పరిస్థితిని గమనించిన పైలట్ వెంటనే చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.అమృత్‌సర్ విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సాంకేతిక లోపం కారణంగా విమానం తిరిగి ఢిల్లీకి మళ్లించబడింది. అనంతరం రెండు గంటల తర్వాత మళ్లీ టేకాఫ్ తీసుకుని రాత్రి 2.20 గంటలకు అమృత్‌సర్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది.విమానాశ్రయ డైరెక్టర్ భూపేందర్ సింగ్ తెలిపిన ప్రకారం, విమానం పాకిస్థాన్ గగనతలంలో చాలా స్వల్ప దూరం మాత్రమే ప్రయాణించిందని, పెద్ద స్థాయిలో ఎలాంటి ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు.ఈ ఘటన రెండు దేశాల మధ్య గగనతల భద్రతా అంశంపై మళ్లీ చర్చకు దారితీసింది.

# నల్లగొండ జిల్లా ఊటుకూరు గ్రామానికి చెందిన వై. పురుషోత్తం రెడ్డి చేసిన పని గ్రామానికి ఆదర్శంగా నిలిచింది

**ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన ఇద్దరు కుమారులను ఊటుకూరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయం**

**ఊటుకూరు ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు సమాజం ముందుకు రావాలి**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 24:**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల కొరతతో మూతపడే పరిస్థితులు ఏర్పడటం ఆందోళన కలిగించే అంశమని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ముఖ్యంగా నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రస్తుతం ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటుండటం గ్రామ ప్రజలను ఆలోచింపజేస్తోంది.ప్రభుత్వ విద్యను కాపాడాలని వేదికలపై మాట్లాడేవారు చాలా మంది ఉన్నప్పటికీ, ఆ మాటలను ఆచరణలో చూపించే వారు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఊటుకూరు గ్రామానికి చెందిన వై. పురుషోత్తం రెడ్డి చేసిన పని గ్రామానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రజాసేవకు, తాను నమ్మిన రాజకీయాలకు కార్యాచరణే ప్రాణమని విశ్వసించే వై. పురుషోత్తం రెడ్డి, "ముందుగా మనం మారితేనే సమాజం మారుతుంది" అనే ఆలోచనతో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన ఇద్దరు కుమారులను ఊటుకూరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం విశేషమని పేర్కొంటున్నారు.ఇటీవల పాఠశాల పరిస్థితులను పరిశీలించిన సందర్భంగా, గత విద్యా సంవత్సరంలో మొత్తం 23 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 10 మంది పై తరగతులకు వెళ్లిపోయిన తర్వాత కేవలం 13 మంది విద్యార్థులు మాత్రమే మిగిలినట్లు తెలిసింది. ఈ విద్యా సంవత్సరంలో వై. పురుషోత్తం రెడ్డి గారి ఇద్దరు కుమారులు, మరో బీసీ వర్గానికి చెందిన ఒక విద్యార్థి చేరడంతో ప్రస్తుతం మొత్తం 16 మంది విద్యార్థులు మాత్రమే పాఠశాలలో ఉన్నారు.అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు ఉన్న విద్యార్థులందరికీ ఒకే గదిలో బోధన కొనసాగుతోంది. పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తీవ్రంగా తగ్గిపోవడం ఆందోళనకరంగా మారింది.ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో ఊటుకూరు ప్రభుత్వ పాఠశాల మూతపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల మూతపడటం అంటే కేవలం ఒక భవనం మూతపడటం కాదని, పేద పిల్లల విద్యా అవకాశాలు, గ్రామ భవిష్యత్తు, సామాజిక సమానత్వం దెబ్బతినడమేనని వారు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రజలు, మేధావులు, యువత, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరచడం, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించడం, గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయడం ద్వారా మాత్రమే ఊరి బడిని కాపాడగలమని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అనేది కేవలం విద్యాశాఖ బాధ్యత మాత్రమే కాదని, అది సమాజం మొత్తం బాధ్యత అని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. వై. పురుషోత్తం రెడ్డి చూపించిన ఆచరణను ఆదర్శంగా తీసుకుని మరింత మంది ముందుకు వస్తే ఊటుకూరు ప్రభుత్వ పాఠశాల మాత్రమే కాదు, గ్రామీణ ప్రభుత్వ విద్య కూడా బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సందేశం "ఊరు బడి మూతపడితే... అది కేవలం ఒక పాఠశాల మూతపడినట్టే కాదు, ఊరి భవిష్యత్తుకే తాళం వేసినట్టే.""ఊరు బడి కోసం మాటలు కాదు... పిల్లల అడ్మిషన్‌లే నిజమైన మద్దతు."

# పేదల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వండి

**దిశ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ .**

**. పేదలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు.**

**ప్రజా ప్రతినిధుల సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సత్వర ఫలితాలు.**

**. దిశ కమిటీ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**ఏలూరు రైల్వే స్టేషన్ లో నాసిరకం పనులపై ఆగ్రహం.**




**?ఏలూరు, జూన్ 24:**
వివిధ సమస్యలపై ప్రజాప్రతినిధుల వద్దకు, అధికారుల వద్దకు వచ్చే పేద ప్రజల సమస్యలకు ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఏలూరు కలెక్టరేట్ లో బుధవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ ?(దిశ) సమావేశం జరిగింది. కలెక్టర్ వెట్రి సెల్వి ఇతర అధికారులు పాల్గొన్న ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీ, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులపై సమీక్ష జరిపారు.?జిల్లాలో రోడ్ల స్థితిగతులు, కొత్తగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల వివరాలు, వచ్చే పుష్కరాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న రోడ్ల వివరాలపై అధికారులతో సమీక్షించిన ఎంపీ రైల్వే శాఖ పరిధిలోని జిల్లాలో పెండింగ్ పనులపై ఆరా తీశారు. స్థానిక ప్రజల కోరికమేరకు ఎంపీ సూచనలకు అనుగుణంగా చేబ్రోలు ( ఎల్ సి 365) ఆర్వోబీ అలైన్మెంట్ మార్చి కొత్త ప్రతిపాదనలు పంపినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అనుమతులు వచ్చిన ఇతర ఆర్వోబీల నిర్మాణ పనులను త్వరగా చేపట్టాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. బాదంపూడి ఆర్వోబీ సహా భూవివాదం వల్ల పలు చోట్ల ఆర్వోబీల పనులు ఆలస్యం అవుతున్నందున రైల్వే, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ రైతులను, స్థానిక ప్రజలను ఒప్పించి భూసేకరణ అడ్డంకులు తొలగించుకోవాలని ఎంపీ సూచించారు. సీతంపేట ఎల్ సి 355 ఆర్వోబీ 15 రోజుల్లో మొదలు పెట్టాలని ఎంపీ ఆదేశించారు.?అమృత్ భారత్ పథకం కింద చేపట్టిన ఏలూరు రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫేజ్ 1లో ప్లాట్ఫార్మ్, పార్కింగ్ ఏరియాల పనులు చివరిదశలో ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే స్టేషన్ లో కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తున్నారన్న ఎంపీ, పనుల నాణ్యతపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకుండా నాసిరకం పనులు కొనసాగిస్తే కేంద్ర మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ అక్టోబర్ నాటికి రైల్వే స్టేషన్ పనులన్నీ పూర్తి కావాలంటూ అధికారులకు గడువు విధించారు. కైకలూరు ప్రధాన రహదారి, బైపాస్ రహదారుల పనుల పురోగతిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఎంపీ ఆరా తీశారు. గతంతో పోల్చితే కాంట్రాక్టర్ పనులు వేగవంతం చేసినట్లు అధికారులు వెల్లడించడంతో ఈ ఏడాది చివరినాటికి పనులు పూర్తవ్వాలని ఎంపీ సూచించారు. సి ఎస్ ఆర్ కింద వివిధ పరిశ్రమల నుంచి అందుతున్న నిధులు, వాటితో చేపడుతున్న పనుల వివరాలపై ఎంపీ అడిగిన ప్రశ్నకు కలెక్టర్ వెట్రి సెల్వి స్వయంగా సమాధానం చెప్పారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని ఐ డి పి హెచ్ ల్యాబ్ ను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి షిఫ్ట్ చేసే ప్రతిపాదన పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన ఎంపీ, జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో మరొక ల్యాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పి, పట్టణంలో ఎంతో మంది ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ డి పి హెచ్ ను ఎక్కడికీ మార్చవద్దని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు మరింత మెరుగుపడాలన్నారు.? ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అనేక పనులు నత్తనడకన నడుస్తుండటంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏలూరు కార్పొరేషన్ లో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ పనులు 50 శాతం పూర్తయ్యాయని, అర్బన్ ఛాలెంజ్ పథకం లో భాగంగా ఏలూరు పట్టణానికి 100 కోట్ల నిధులు కేటాయించారని త్వరలోనే పనులు మొదలు పెడతామని కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.?జిల్లా గ్రంథాలయం శిథిలావస్థకు చేరినందున కొత్త భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీ ఆదేశించారు. గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న కైకలూరు వంటి కొన్ని చోట్ల ఎంపీ లాడ్స్ ద్వారా ఆర్వో ప్లాంట్లు పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, వెంటనే వాటి అనుమతుల మంజూరుకు కృషి చేయాలని ఎంపీ సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరు చేసిన స్మశానవాటికల పనులు మరింత వేగవంతం చేయాలని, అవసరాలకు అనుగుణంగా మరిన్ని స్మశాన వాటికలు మంజూరు చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. పోలవరం, కొల్లేరు, పాపికొండల ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో సిగ్నల్ సమస్యలు తీవ్రంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటు పనుల పురోగతిపై ఎంపీ ఆరా తీయగా, 43 కొత్త టవర్లకు అనుమతులు ఇచ్చి పనులు మొదలు పెట్టామని టెలికాం అధికారులు బదులిచ్చారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తికావాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కి స్పష్టం చేశారు.ఎంపీ కార్యాలయం నుంచి పంపుతున్న వినతులపై అధికారులు సరిగా స్పందించటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అనేకమంది పేదలు తన కార్యాలయంనకు వచ్చి వారు వివిధ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలు, సూచనలను ఆయా డిపార్ట్మెంట్లకు పంపుతున్నామని, కానీ అధికారుల నుంచి సరైన స్పందన రావడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దిశ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత ఎంపీ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గతంతో పోల్చితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయన్న ఎంపీ, సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీ సీఈవో జగదాంబ, కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, జిల్లాకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని, ఎంపీ తమ తమ శాఖల పనుల పురోగతిని వివరించారు.



# నిర్మాణంలో ఉన్న గోదాం కుప్పకూలి విషాదం

**- శిథిలాల కింద డజన్ల మంది కార్మికులు**

**కోల్‌కతా, జూన్ 24, 2026**
పశ్చిమ బెంగాల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఒక గోదాం కుప్పకూలిపోవడంతో అక్కడ పనిచేస్తున్న డజన్ల మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ఘటన కోల్‌కతాలోని తరతలా ప్రాంతంలో మధ్యాహ్నం సమయంలో జరిగింది.స్థానికుల వివరాల ప్రకారం, సుమారు 50 మంది కార్మికులు గోదాం నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో అకస్మాత్తుగా నిర్మాణం కూలిపోయింది. దీంతో అక్కడ ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో శిథిలాల కింద ఇరుక్కుపోయారు. ఈ ఘటనలో ఇప్పటివరకు ఇద్దరు కార్మికులు మృతి చెందినట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ప్రజలు సహాయక చర్యలు ప్రారంభించి శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. అనంతరం పోలీసులు, విపత్తు స్పందన బృందాలు, రక్షణ దళాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశాయి.ఇప్పటివరకు ఏడుగురు కార్మికులను సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు.
మిగిలిన వారిని బయటకు తీసేందుకు గ్యాస్ కట్టర్ల సహాయంతో భారీ బీమ్‌లను కట్ చేస్తూ రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాద స్థలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.